/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
గురువారం
17-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 223
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, గురువారం, తిథి : పాడ్యమి సా.05.35 వరకు, నక్షత్రం: మఖ, సా:07.58 వరకు, వర్జ్యం: తె.04.58-06.46 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.14-11.04 వరకు, రాహుకాలం: మ.01.54-03.28 వరకు



## వాజ్‌పేయ్‌కు నేతల ఘన నివాళి

సదైవ అటల్ వద్ద శ్రద్ధాంజలి

రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ నివాళి

**న్యూఢిల్లీ, ఆగస్టు 16 :** దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ఐదో వర్ధంతి సందర్భంగా ప్రముఖులు ఘన నివాళులర్పించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్,స్పీకర్ ఓం బిర్లా పలువురు ప్రముఖులు మాజీ ప్రధానికి పుష్పాంజలి ఘటించి స్మరించుకున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు కేంద్ర మంత్రులు నివాళులు అర్పించారు. ఢిల్లీలోని వాజ్‌పేయి స్మారకం 'సదైవ్ అటల్'కు తరలివెళ్లి.. ఆ మహానేత

..మిగతా 2లో



## చంద్రయాన్-3 మిషన్ విజయవంతం

మరో కీలక ఘట్టంలో చంద్రయాన్

చంద్రుడి ఆర్బిట్‌లోకి ప్రవేశించిన మాడ్యూల్

**బెంగళూరు, ఆగస్టు 16 :** ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చంద్రయాన్3 ప్రాజెక్టు మరో కీలక ఘట్టాన్ని పూర్తి చేసుకుంది. బుధవారంమరోసారి ఫైరిగ్‌ను విజయవంతంగా చేయడం ద్వారా.. చంద్రయాన్ 3ను 153 బై 163 కిలోమీటర్ల ఆర్బిట్‌లోకి విజయవంతంగా ప్రవేశపెట్టారు. అంటే దీని ద్వారా చంద్రుడి చుట్టూ ప్రదక్షిణలు, అదే

..మిగతా 2లో



# మేం వస్తేనే.. రైతులకు మేలు

రైతులకు గోనె సంచులు ఇవ్వలేని సీఎం..
3 రాజధానులు కడతారా? : చంద్రబాబు

జగన్ పాలనలో చితికిపోయిన రైతులు

రైతు భరోసా కేంద్రాలు రైతులపాలిట శాపం

వైసీపీ పాలనలో ఒక్క రైతు కూడా ఆనందంగా లేడు

ఏడిద గ్రామంలో రైతులతో రచ్చబండలో చంద్రబాబు

**కోనసీమ, ఆగస్టు 16 (మనం న్యూస్):**

టీడీపీ పాలనలో రైతులకే అధికారం ఇచ్చామని, జగన్ అసమర్థ పాలన రైతుల పాలిట శాపంగా మారిందని చంద్రబాబు నాయుడు అన్నారు. జగన్ పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పనిచేయకుండా చేశారు. చాగల్నాడు, పుష్కర ఎత్తిపోతల పథకాలు నిరుపయోగంగా మార్చేశారు. మళ్లీ మీరు ఓటు వేస్తే మేము అధికారంలోకి వస్తాం అన్నారు. దేశంలో రైతులపై సరాసరి అప్పు 75వేలు అయితే.. ఏపీలో మాత్రం 2.40లక్షల అప్పు ఉంది. రైతు భరోసా కేంద్రాలు రైతులపాలిట శాపంగా మారాయి. వైసీపీ పాలనలో ఒక్క రైతు కూడా ఆనందంగా లేడని చంద్రబాబు అన్నారు. మండపేట మండలం ఏడిద గ్రామంలో రైతులతో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు రచ్చబండ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రచ్చబండ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలన తీరుపై మండిపడ్డారు. 6 నెలల్లో జగన్ ప్రభుత్వం పోతుంది. నేను ఏడిద గ్రామం వచ్చిన వెంటనే వర్షం రావటం శుభసూచికం. కరోనా సమయంలో వ్యవస్థలన్ని మూలనపడ్డాయి. రైతులు మాత్రం వ్యవసాయం ఆపలేదు. కాటన్ మహనీయుడు ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ నిర్మించారు. పోలవరం పూర్తయ్యి ఉంటే సాగునీరు, తాగునీరు పూర్తిస్థాయిలో అందేవి. జగన్ రివర్స్ పాలన సాగిస్తున్నారు. చివరి భూములకు నీళ్ళు

..మిగతా 2లో





## కుదిరిన ఒప్పందం

విద్యుత్ ఉద్యోగుల పీఆర్సీపై కుదిరిన ఏకాభిప్రాయం

యాజమాన్యాల మధ్య కుదిరిన ఒప్పందం

విద్యుత్ ఉద్యోగుల పీఆర్సీ, మాస్టర్ స్కేల్, ఫిట్‌మెంట్‌పై జరిగిన చర్చలు

జేఎల్ఎం గ్రేడ్-2, ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణపై చర్చలు

పొరుగుసేవల సిబ్బంది వేతనాలు 2018 రివైజ్డ్ పేస్కేల్ మేరకు సవరిస్తూ ఉత్తర్వులు

**అమరావతి, ఆగస్టు 16 (మనం న్యూస్):** విద్యుత్ ఉద్యోగుల పీఆర్సీపై విద్యుత్ జేఏసీ- యాజమాన్యాల మధ్య ఎట్టకేలకు ఒప్పందం కుదిరింది. విద్యుత్ ఉద్యోగుల రివైజ్డ్ పే స్కేళ్లను యాజమాన్యం ఖరారు చేసింది. సింగిల్ మాస్టర్ స్కేల్‌తో కూడిన పీఆర్సీ ఒప్పందంపై విద్యుత్ ఉద్యోగుల జేఏసీ సంతకాలు చేసింది. కొత్త పీఆర్సీ ప్రకారం 8శాతం ఫిట్మెంట్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఒప్పందం ప్రకారం 2022 ఏప్రిల్ 1 తేదీ

..మిగతా 2లో




వివరాలు.. 2లో

## విశ్వకర్మ పథకానికి కేబినెట్ ఓకే..

రూ.13వేల కోట్లతో 30 లక్షల మంది వృత్తివారికి రుణాలు

తొలిదశలో 18 సంప్రదాయ వృత్తులకు పథకం వర్తింపు

పీఎం ఈబస్ సేవా పథకానికి ఆమోదం

కేంద్ర కేబినేట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు



# ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా స్మృతివనం

త్వరలోనే అంబేడ్కర్ విగ్రహం ప్రారంభిస్తాం..

నవంబర్ 26న డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

అక్టోబర్ మాసాంతానికి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం

మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

**విజయవాడ, ఆగస్టు 16 (మనం న్యూస్):** ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా విజయవాడలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న డా.బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని భారత రాజ్యాంగ దినోత్సవం రోజైన నవంబర్ 26న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించి ప్రజలకు అంకితం చేయనున్నారని మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. విజయవాడ స్వరాజ్ మైదానంలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ స్మృతి వనం నిర్మాణ పనులను బుధవారం మంత్రి సురేష్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్లతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడ నడి బొడ్డున ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి సాహసం చేయని విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ స్మృతి వనం నిర్మించాలనే బృహత్తరమైన ఆలోచన చేశారన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలు భావజాలాలకు అనుగుణంగా విగ్రహం ఏర్పాటు పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న అంబేద్కర్ విగ్రహం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనున్నదన్నారు. ప్రతిరోజూ దాదాపుగా 500 మంది పైగా కార్మికులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం స్మృతి వనం పనులు పూర్తి చేసేందుకు నిమగ్నమయ్యారన్నారు. సుమారు 400 కోట్ల రూపాయలతో నిర్మించే అతిపెద్ద విగ్రహ నిర్మాణ పనులు పూర్తయ్యాయన్నారు. విగ్రహానికి రంగులతో తుది మెరుగులు దిద్దవలసి ఉందని విగ్రహం కింది భాగంలో నాగులు ఎసి హాళ్లు నిర్మిస్తున్నామని ఒక హాల్లో డా.బి.ఆర్.అంబేద్కర్

..మిగతా 2లో

## సీఎంను కలిసిన స్వామినారాయణ్ గురుకుల్ ట్రస్ట్ సభ్యులు



2



వివరాలు.. 2లో

## ఉత్తరాది రాష్ట్రాల్లో వర్షబీభత్సం

హిమాచాల్, ఉత్తాఖండ్‌లో వర్షాలజోరు

కుంభవృష్టి, కొండచరియలు విరిగిపడటంతో

హిమాచల్‌లో 60మంది మృతి



## ఎర్రమట్టి దిబ్బలు వారసత్వ సంపద

వాటిని కాపాడుకోవాల్సింన బాధ్యత మనందరిది

దీనిపై ఎన్జీటికి వెళతామని పవన్ హెచ్చరిక

**విశాఖపట్నం, ఆగస్టు 16 (మనం న్యూస్):** ఎర్ర మట్టి దిబ్బలు వారసత్వ సంపదని వాటిని కాపాడాలని, ప్రభుత్వం స్పందించకపోతే ఎన్జీటీకి వెళ్తామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ హెచ్చరించారు. ఈ మేరకు జగన్ ప్రభుత్వానికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ అల్టిమేటం జారీ చేశారు. విశాఖ భీమిలిలో ప్రభుత్వం ధ్వంసం చేసిన ఎర్రమట్టి దిబ్బలను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. ఎర్రమట్టి దిబ్బలు అరుదైన వారసత్వ సంపద. దాదాపు 1200 ఎకరాల్లో ఉండే ఎర్ర మట్టి దిబ్బలు.. ఇప్పుడు 292 ఎకరాలే మిగిలాయి. జాతీయ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై

..మిగతా 2లో




## కడుపులో కత్తెర..

పేగు కుళ్లిందని శస్త్ర చికిత్స

మహిళకు కడుపు నొప్పి రావడంతో గుర్తింపు

కత్తెర మరచిన వైద్యుల తీరుపై ఆగ్రహం

విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్

2

## బాల్య వివాహాల నియంత్రణకు చర్యలు

5

పెద్ద ఎత్తున ప్రచార అవగాహనా కార్యక్రమాలు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి



మంచిమాట
నిన్ను బాధ పెట్టిన సందర్భాల గురించి ఎక్కువగా ఆలోచించకు ఎందుకంటే కాలం అనేది ఒకటి ఉంది అది అన్నిటికీ తప్పకుండా సమాధానం చెప్పి తీరుతుంది.
శుభోదయం

VIT
Vellore Institute of Technology
(Deemed to be University under section 3 of UGC Act, 1956)

WELCOME TO THE
38TH ANNUAL CONVOCATION OF
VIT, VELLORE
18th AUGUST 2023 - FRIDAY
Time : 10.00 am

CHIEF GUEST



GENERAL (DR.) V. K. SINGH, PVSM, AVSM, YSM(RETD.)
Hon'ble Minister of State for Road Transport & Highways and Civil Aviation, Govt. of India

GUEST OF HONOUR
MR. SANJEEV JAIN
Global Head, Business Operations, Wipro Ltd.

DR. G. VISWANATHAN
Founder & Chancellor
will preside.

www.vit.ac.in

## చంద్రయాన్-3 మిషన్ విజయవంతం

(మొదటిపేజీ తరువాయి)

తిరగడం ఇక అయిపోయిందన్నమాట. సులభంగా చెప్పాలంటే చంద్రయాన్3 అనే యాత్ర పూర్తి చేసుకున్న ఘట్టంగా చెప్పుకోవచ్చు. ఆగస్ట్ 17వ తేదీన ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ మాడ్యూల్ వేరు పడుతుందన్నమాట. ఇలా సెపరేట్ అయిన ల్యాండర్ మాడ్యూల్ ఆగస్ట్ 23వ తేదీన మెల్లగా ల్యాండ్ అయితే చంద్రయాన్3 మిషన్ విజయవంతం అయినట్టుగా భావిస్తారు. చంద్రయాన్3 153 బై 163 కిలోమీటర్ల ఆర్బిట్ లోకి ప్రవేశపెట్టారు. ఇక్కడి నుంచి 100 కిలోమీటర్ల దూరం చేరేదాకా ప్రయాణించి అక్కడి నుంచి ల్యాండర్ జంప్ చేస్తుందన్నమాట. ఇస్రో శావేత్తల అంచనాల ప్రకారం ఆగస్ట్ 23వ తేదీన అది ల్యాండ్ అవుతుంది. అంటే సరిగ్గా ఇంకో వారమే ఉందన్నమాట.. ప్రయోగం విజయవంతమో కాదో తేలడానికి ఇదే కీలకం. క్షేమంగా ల్యాండ్ అయితే ప్రయోగం సక్సెస్ అయినట్లే.శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి జూలై 14న చంద్రయాన్3ని విజయవంతంగా ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ అంతరిక్ష నౌక ఆగస్టు 23న చంద్రుడి ఉపరితలంపై ల్యాండ్ కానుంది. ఇప్పటికే అంతరిక్ష నౌక ఇటీవల చంద్రుడి దూరంలో మూడింట రెండు వంతుల దూరాన్ని కవర్ చేసింది. ఆగస్టు 23న చంద్రుడి ఉపరితలంపై చంద్రయాన్ ల్యాండింగ్ అయితే చరిత్ర సృష్టించినట్లే. చంద్రుడిపై చంద్రయాన్3 సాఫ్ట్ ల్యాండింగ్ ను నిర్ధారించడానికి వివిధ ఎలక్ట్రానిక్, మెకానికల్ సబ్‌సిస్టమ్‌లతో కూడిన నావిగేషన్ సెన్సార్లు, ప్రొపల్షన్ సిస్టమ్‌లు ఉన్నాయి. వాటితో పాటుగా రోవర్‌ను సురక్షితంగా దించడానికి టూవే కమ్యూనికేషన్ సంబంధిత యాంటెనాలు, ఇతర ఆన్‌బోర్డ్ ఎలక్ట్రానిక్స్ యంత్రాంగాలు ఉన్నాయి. చంద్రయాన్ ప్రధాన లక్షాలు మొదటగా సురక్షిత ల్యాండింగ్ చేయడం, చంద్రుడిపై రోవర్‌ను దించడం, ఇన్‌సిటు శాస్త్రీయ ప్రయోగాలు చేయడమే. చంద్రయాన్3 అభివృద్ధి దశ జనవరి 2020లో ప్రారంభమైంది. 2021లో ప్రయోగించాల్సి ఉంది. అయితే కోవిడ్19 మహమ్మారి కారణంగా మిషన్ కొంత కాలం వాయిదా పడుతూ వచ్చింది. 2019లో చంద్రయాన్2 చంద్రుని ఉపరితలంపై సాఫ్ట్ ల్యాండింగ్ సమయంలో ఎదుర్కొన్న సవాళ్లు, ప్రధాన మిషన్ విఫలమడంతో శాస్త్రవేత్తలు చంద్రయాన3కి శ్రీకారం చుట్టారు. చంద్రయాన్1 మిషన్ సమయంలో ఉపగ్రహం చంద్రుని చుట్టూ 3400 కంటే ఎక్కువ సార్లు తిరిగింది. ఆగష్టు 29, 2009న అంతరిక్ష నౌకతో కమ్యూనికేషన్ కోల్పోవడంతో మిషన్ ముగిసింది. తాజాగా ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) చైర్మన్ సోమనాథ్ గత వారం చంద్రయాన్ 3 పురోగతిపై విశ్వాసం వ్యక్తం చేశారు. అన్ని వ్యవస్థలు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నాయని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం అంతా సవ్యంగా జరుగుతోందని, ఆగస్ట్ 23న చంద్రునిపై ల్యాండింగ్ చేసేందుకు వరకు వరుసగా కక్ష్య విన్యాసాలు చేస్తున్నామన్నారు.

## విశ్వకర్మ పథకానికి కేబినెట్ ఓకే..

న్యూఢిల్లీ, ఆగస్టు 16 : సంప్రదాయ వృత్తుల్లో నైపుణ్యం గల వారికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రూ.13 వేల కోట్ల వ్యయంతో దాదాపు 30లక్షల మంది వృత్తి పనివారికి, వారి కుటుంబాలకు ప్రయోజనం కలిగించే పిఎం విశ్వకర్మ పథకానికి కేంద్ర మంత్రి వర్గం బుధవారం ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాలపై కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు రైల్వేలు, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు తెలిపారు. ఈ పథకం గురించి మోడీ స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా చేసిన ప్రసంగంలో ప్రస్తావించిన సంగతి తెలిసిందే. అశ్విని వైష్ణవ్ బుధవారం మీడియాతో మాట్లాడుతూ, కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను వివరించారు. ఈ పథకానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం లభించిందని తెలిపారు. ఈ పథకం కోసం ఐదేళ్లపాటు రూ. 13,000 కోట్లు ఖర్చు చేయనున్నట్టు తెలిపారు. తొలిదశలో 18 సంప్రదాయ వృత్తులకు ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు. వారికి పిఎం విశ్వకర్మ సర్టిఫికేట్లను జారీ చేసి గుర్తిస్తామని, ఆ తరువాత తొలిదశలో వారికి రూ.1లక్ష వరకు, రెండోదశలో రూ.2లక్షల వరకు రుణసదుపాయం కల్పిస్తామని తెలిపారు. ఈ రుణంపై రాయితీ వడ్డీ రేటు 5శాతం అని చెప్పారు. నైపుణ్యాభివృద్ధి,వృత్తి సంబంధిత పరికరాల కొనుగోలుకు ప్రోత్సాహం, డిజిటల్ లావాదేవీలకు ప్రోత్సాహకాలు, మార్కెటింగ్ మద్దతు అందజేయనున్నట్టు చెప్పారు.వడ్రంగి పనివారు, పడవల తయారీదారులు, బ్లాక్‌స్మిత్, లాక్‌స్మిత్, గోల్డ్‌స్మిత్, కుండల తయారీదారులు, శిల్పులు, చర్మకారులు, తాపీ మేస్త్రీలు, తదితరులు ఈ పథకం కింద లబ్ది పొందవచ్చని చెప్పారు. ఈ పథకం కింద రెండు శిక్షణ కార్యక్రమాలను తీసుకురానున్నట్టు వెల్లడించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేసుకున్న వారికి రోజుకు రూ.500 ఉపకార వేతనంతో మెరుగైన శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. శిక్షణ తరువాత పరికరాల కొనుగోలుకు రూ.15వేల ఆర్థిక సాయం అందించనున్నట్టు చెప్పారు. సెప్టెంబరు 17నుంచి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. చాలా సరళ పద్ధతిలో సంప్రదాయ నైపుణ్యం కలిగిన వారికి రుణాలు ఇవ్వనున్నట్లు మంత్రి చెప్పారు.పీఎం ఈబస్ సేవా పథకానికి ఆమోదం దక్కినట్లు కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. ఈ స్కీమ్ కోసం 57,613 కోట్లు ఖర్చు చేయనున్నారు. సుమారు పదివేల కొత్త ఎలక్ట్రిక్ వాహనాలను దేశవ్యాప్తంగా అందించనున్నట్లు మంత్రి చెప్పారు. ఈ మొత్తంలో కేంద్రమే 20వేల కోట్లు ఇవ్వనున్నది. 3 లక్షల కన్నా ఎక్కువ జనాభా ఉన్న నగరాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తారు. పీపీపీ పద్ధతిలో దాదాపు పది వేల ఈబస్సులు అందుబాటులోకి రానున్నాయన్నారు. పదేళ్ల పాటు ఆ బస్సులు నడవనున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా పదివేల ఎలక్ట్రిక్ బస్‌లు పరుగులు పెట్టనున్నాయి. పీఎంఈబస్ సేవ పథకానికి కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోదముద్ర వేసింది. ఈ స్కీమ్‌లో భాగంగా సిటీ బస్‌ల కార్యకలాపాలను వేగవంతం చేయనున్నారు. ఈ నిర్ణయంతో నగరాల్లో ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందని, వాతావరణ మార్పులకు అనుగుణంగా ఈబస్‌లు నగర రోడ్లపై పరుగులు పెడతాయని మంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు.

# వాజ్‌పేయ్‌కు నేతల ఘన నివాళి



(మొదటిపేజీ తరువాయి)

సేవలను స్మరించుకున్నారు. ఢిల్లీలోని వాజ్ పేయి స్మారకం సదైవ్ అటల్ దగ్గరకు చేరుకున్న నేతలు అటల్ బిహారీ వాజ్ పేయికి శ్రద్ధాంజలి ఘటించారు. అంతకుముందు వాజ్‌పేయీ స్మారకార్థం ఏర్పాటు చేసిన ప్రార్థనా సమావేశంలో పాల్గొన్నారు. మాజీ ప్రధాన మంత్రి, బీజేపీ అగ్ర శ్రేణి నేత దివంగత అటల్ బిహారీ వాజ్‌పాయి నాయకత్వం వల్ల భారత దేశం గొప్ప ప్రయోజనం పొందిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వాజ్‌పాయి వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయనకు నివాళులర్పించారు. భారత దేశ అభ్యున్నతిని పెంపొందించేందుకు వాజ్‌పాయి విశేష కృషి చేశారని తెలిపారు. అన్ని రంగాలనూ విస్తృత స్థాయిలో 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లడానికి ఆయన సేవలు దోహద పడ్డాయన్నారు. వాజ్‌పాయి వర్ధంతినాడు ఆయనకు నివాళులర్పిస్తున్న 140 కోట్లమంది భారతీయుల్లో తాను కూడా ఒకడినని మోదీ బుధవారం ట్వీట్ చేశారు. బీజేపీ నుంచి ప్రధాన మంత్రి పదవిని చేపట్టిన తొలి నేత వాజ్‌పాయి. ఆయన పార్టీకి ప్రజాదరణ సాధించడంలో విజయం సాధించారు. ఆరేళ్లపాటు సంకీర్ణ ప్రభుత్వాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఆయన ప్రభుత్వ హయాంలో సంస్కరణలను అమలు చేసి, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేశారు. 2018 ఆగస్టు 16న 93 ఏళ్ల వయసులో పరమపదించారు. భాజపా అధికారంలోకి రావడంలో వాజ్‌పేయీ కీలక పాత్ర పోషించారు. వాజ్‌పేయీ నేతృత్వంలోని నేషనల్ డెమొక్రాటిక్ అలియన్స్(ఎన్‌డీఏ) ప్రభుత్వం 19982004 వరకు అధికారంలో ఉంది. భాజపా నుంచి ప్రధాని అయిన తొలి నేతగా గుర్తింపు పొందారు. ఆయన మూడు సార్లు ప్రధానిగా సేవలను అందించారు. 1996లో ప్రధాని అయినప్పటికీ ఆయన ప్రభుత్వం ఎక్కువ కాలం నిలవలేదు. మళ్లీ 1998, 1999లో ప్రధానిగా ఎన్నికయ్యారు. అనారోగ్య కారణాలతో ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ 2018, ఆగస్టు 16న 93 ఏళ్ల వయసులో కన్నుమూశారు. ఆయనకు 2015లో ఆయనకు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్నను ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. వాజ్‌పేయి 1924 డిసెంబరు 25న మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో జన్మించారు. వాజ్ పేయి దేశానికి మూడుసార్లు ప్రధానమంత్రిగా సేవలందించి.. నిస్వార్థ రాజకీయ నాయకుడిగా అందరి మన్ననలు అందుకున్నారు. 1996లో 13 రోజులు, 1998,99 కాలంలో 13 నెలలు, 1999 నుంచి 2004 వరకు ఐదేళ్ల పాటు పూర్తికాలం ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు మొరార్జీ దేశాయ్ నేతృత్వంలోని జనతా ప్రభుత్వంలో భారత విదేశాంగ శాఖ మంత్రిగా అటల్ పనిచేశారు. జనతా ప్రభుత్వం కూలిపోయినప్పుడు.. భారతీయ జనసంఘ్‌లోని ఇతర సభ్యులతో కలిసి భారతీయ జనతా పార్టీ పేరుతో కొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. ఆ తర్వాత 15 ఏళ్లపాటు దేశమంతా పర్యటించి పార్టీ విస్తరణలో వాజ్ పేయి కీలక భూమిక పోషించారు. తన రాజకీయ జీవితంలో ఆయన 10 సార్లు లోక్ సభ, 2 సార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1957లో బలరాంపూర్ నియోజకవర్గం నుంచి తొలిసారిగా వాజ్ పేయి లోక్ సభకు ఎన్నికయ్యారు.

# ఉత్తరాది రాష్ట్రాల్లో వర్షబీభత్సం

న్యూఢిల్లీ, ఆగస్టు 16 : ఉత్తర భారతంలో కొండప్రాంతమైన హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. కుంభవృష్టి, కొండచరియలు విరిగిపడటంతో ఇప్పటివరకు 60 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. సిమ్లాలోని సమ్మర్ హిల్స్ ప్రాంతంలో బుధవారం కూడా కొండచరియలు విరిగిపడ్డాయి. ఇప్పటికే 21 మృతదేహాలను వెలికి తీసినట్లు అధికారులు తెలిపారు. హిమాచల్ ప్రదేశ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. గత కొన్ని రోజులుగా ఆ రాష్ట్రంలో ఎడతెరిపి లేని వానలు పడుతున్నాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. పలు నదులు ఉప్పొంగి ప్రమాదకరస్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాలను వరదలు పోటెత్తాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. పలు చోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. హిమాచల్ రాజధాని సిమ్లా లో మరోసారి భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. సోమవారం నాడు సిమ్లాలోని సమ్మర్ హిల్ ప్రాంతంలో శివ్ మందిర్‌పై కొండచరియలు విరిగిపడి సుమారు 21మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ ప్రాంతంలో ఇప్పటికీ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం మరోసారి అక్కడ భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. అయితే ఈ ఘటనలో ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. కాగా, హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాల కారణంగా నాలుగు రోజుల వ్యవధిలోనే సుమారు 60 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుక్కుతెలిపారు. గత మూడు రోజుల్లో సాధారణ వర్షపాతం కన్నా 157 శాతం అధికంగా వర్షాలు కురిసినట్లు చెప్పారు. మరోవైపు ఖాంగ్రాలోని పోంగ్ డ్యామ్ వద్ద లోతట్టు ప్రాంతాల్లోని 800 మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు సీఎం వెల్లడించారు. ఇక రాబోయే రెండు రోజుల్లో హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు ఆగస్టు 19వ తేదీ వరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మరోవైపు భారీ వర్షాల నేపథ్యంలో నేడు కూడా ఆ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. రానున్న రెండు రోజుల్లో హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండి) వెల్లడించింది. ఇప్పటికే వరదలు ముంచెత్తడంతో కాంగ్రాలోని పాంగ్ డ్యామ్ సమీపంలోని లోతట్టు ప్రాంతాల నుండి సుమారు 800మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల ధాటికి డ్యామ్‌లో నీటి మట్టం పెరుగుతోందని అధికారులు తెలిపారు. దీంతో ముందుజాగ్రత్త చర్యగా ప్రజలను తరలిస్తున్నామని అన్నారు. ఈ ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. బుధవారం కూడా విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. రాష్ట్రంలో మొత్తం 1200 రహదారులు దెబ్బతినగా.. వాటిల్లో 400రోడ్లను పునరుద్ధరించామని సీఎం అన్నారు. ఈ సారి రాష్ట్రంలో మొత్తం 170 కుంభవృష్టి, కొండచరియలు విరిగిపడిన ఘటనలు నమోదయ్యాయి. దాదాపు 9,600 ఇళ్లు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా సిమ్లా, సోలన్, మండీ, హమీర్‌పుర్, కాంగ్రా జిల్లాల్లో నష్టం అధికంగా ఉంది. ఉత్తరాఖండ్‌లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. చమోలీ జిల్లా జోషిమఠ్ సమీపంలోని హెలాంగ్‌లో మంగళవారం సాయంత్రం ఓ భవనం కుప్పకూలింది. ఈ ఘటనలో ఒకరు మరణించగా, మరో ఐదుగురిని శిథిలాల నుండి బయటకు తీసినట్లు రాష్ట్రవిపత్తు ప్రతిస్పందన దళం (ఆర్ఎస్ఎఫ్) తెలిపింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రుద్రప్రయాగ్‌లోని బంటోలిలో కాలినడక వంతెన కూలిపోవడంతో రుద్రప్రయాగ్‌కు వెళుతున్న సుమారు 200మంది పర్యాటకులు చిక్కుకుపోయారని అధికారులు తెలిపారు.

# కుదిరిన ఒప్పందం

(మొదటిపేజీ తరువాయి)

నుంచి విద్యుత్ ఉద్యోగుల కొత్త పీఆర్సీ అమల్లోకి రానుంది. 12 వాయిదాల్లో పీఆర్సీ బకాయిలు చెల్లిస్తామని విద్యుత్ సంస్థల యాజమాన్యాలు స్పష్టం చేశాయి. పే స్కేళ్లలోని లోటుపాట్లను సరిచేసేందుకు ట్రాన్స్ కో జేఎండీ నేతృత్వంలో మూడు డిస్కమ్ల సీఎండీలతో కమిటీని ఏర్పాటైంది. కొత్తగా అమల్లోకి రానున్న సింగల్ మాస్టర్ స్కేలుతో కూడిన పీఆర్సీ ఒప్పందంపై ఏపీజెన్కో, ఏపీట్రాన్స్కో, ఈపీడిసీఎల్, సీపీడీసీఎల్, ఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులు, ఏపీ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (ఏపీఎస్పీఈజేఏసీ) ప్రతినిధులు, పలు యూనియన్ల నాయకులు సంతకాలు చేసి పరస్పరం ఒప్పందాలను ఖరారు చేసుకున్నారు. పెరిగిన పీఆర్సీతో 28 వేలకి పైగా ఉద్యోగులకి లబ్ధి చేకూరనుంది. మొత్తం 12 డిమాండ్లలో 9 డిమాండ్లు ప్రభుత్వం సానుకూలం చేసిందని విద్యుత్ జేఏసీ ఛైర్మన్ చంద్రశేఖర్ తెలిపారు. మిగిలిన 3 డిమాండ్లపై ప్రభుత్వంతో చర్చించి త్వరలో నిర్ణయిస్తామని అధికారులు చెప్పారన్నారు. పీఆర్సీ ఫిట్మెంట్ 8 శాతం అనేది కొత్త విధానమని.. కొత్త విధానాలకు ఉద్యోగులు అలవాటుపడాలన్నారు. పాత విధానంలో పీఆర్సీ ఫిట్మెంట్ రాలేదని ఆలోచించవద్దన్నారు. ప్రభుత్వంతో సహకరించి పని చేసుకోవాలని నిర్ణయించామని ఆయన వెల్లడించారు. అగ్రిమెంట్ చేసి.. మిగిలిన మూడు డిమాండ్లు త్వరలో ఇవ్వాలని కోరామన్నారు.

ఆగస్టు 9 తేదీ తరవాత నాలు గు విడతలుగా ఉద్యోగుల జేఏసీ, యాజమాన్యం మధ్య చర్చలు జరిగాయి. మాస్టర్ స్కేల్, ఫిట్మెంట్, పీఆర్సీ, జేఎల్ఎం గ్రేడ్ 2, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ తదితర అంశాలపై విద్యుత్ ఉద్యోగుల చర్చలు జరిగాయి. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలను 2018 రివైజెడ్ పే స్కేల్ ప్రకారం సవరిస్తూ ఈ నెల 14న ట్రాన్స్ కో ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెలిసిందే.

# సీఎంను కలిసిన స్వామినారాయణ్ గురుకుల్ ట్రస్ట్ సభ్యులు

- వచ్చే నెలలో తిరుపతి స్కూల్ శంకుస్థాపనకు సీఎం వైయస్ జగన్‌కు ఆహ్వానం

అమరావతి, ఆగస్టు 16 (మనం న్యూస్): ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డిని శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ ట్రస్ట్ సభ్యులు, ప్రతినిధులు కలిశారు. ఏపీలో విశాఖపట్నం, తిరుపతి, పులివెందులలో ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే సంసిద్ధత వ్యక్తం చేసిన శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ ట్రస్ట్ సభ్యులు, ప్రతినిధులు, వచ్చే నెలలో తిరుపతి స్కూల్ శంకుస్థాపనకు హాజరవ్వాలని సీఎంను ట్రస్ట్ సభ్యులు కోరగా, ఇందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. సీఎంతో సమావేశం అనంతరం ట్రస్టీ మెంబర్ సుఖ్వల్లభ్ స్వామి మీడియాతో మాట్లాడుతూ.. శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ గ్రూప్‌కి ఏపీ, తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్, ఛత్తీస్గఢ్, రాజస్థాన్, న్యూఢిల్లీ, యూఎస్ఏ, యూకే, కెనడా, ఆస్ట్రేలియాలలో 52కు పైగా విద్యాసంస్థలు ఉన్నాయి. ఈ గురుకులాల్లో 40 వేల మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. తమ విద్యాసంస్థల ఏర్పాటుకు మూడు ప్రాంతాల్లో ఏపీ ప్రభుత్వం భూములు కేటాయించడంతో సీఎంగారికి కృతజ్ఞతలు తెలియజేశామన్నారు. తిరుపతి స్కూల్ శంకుస్థాపన తర్వాత అతి త్వరలోనే పులివెందుల, విశాఖ స్కూల్స్కు కూడా భూమి పూజ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ స్కూల్స్ ఏర్పాటు చేయడం ద్వారా ఆధునిక విద్యతో పాటు విలువలతో కూడిన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి బోధించడమే తమ లక్ష్యమని, ఆ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ట్రస్టీ మెంబర్ సుఖ్వల్లభ్ స్వామి, ధర్మాగర్ స్వామి, మాజీ మంత్రి జలగం ప్రసాదరావు.

## కడుపులో కత్తెర..

ఏలూరు, ఆగస్టు 16 (మనం న్యూస్): ఏలూరులో వైద్యుల నిర్వాకం ఓ మహిళ ప్రాణాల మీదికొచ్చింది. జిల్లా బోధనాసుపత్రిలో ఆపరేషన్ అనంతరం ఓ మహిళ పొట్టలో శస్త్ర చికిత్సకు ఉపయోగించే కత్తెరను అలాగే ఉంచి కుట్లు వేశారు. పెదపాడు మండలం ఎస్.కొత్తపల్లి గ్రామానికి చెందిన జి.స్వప్న అనే మహిళ ప్రసవం కోసం ఏప్రిల్ 19న తేదీన ఏలూరు బోధనాసుపత్రిలో చేరింది. ఆమెకు సిజేరియన్ చేసి బిడ్డను బయటకు తీశారు. డిశ్చార్జి అయిన అనంతరం స్వప్న ఇంటికి వెళ్లిపోయింది. అయితే ఆ తర్వాత తరచూ ఆమెకు కడుపులో నొప్పి వచ్చేది. సాధారణంగా వచ్చే నొప్పే అనుకుని మందులు వాడేది. అయితే ఈనెల 8న స్వప్నకు విపరీతమైన కడుపు నొప్పి రావడంతో తిరిగి ఏలూరులోని బోధనాసుపత్రికి చేరుకుంది. అక్కడ వైద్యులు పరీక్షించి విజయవాడ ఆసుపత్రికి సిఫార్సు చేశారు. అక్కడ అసలు విషయం బయటపడింది. ఆమె కడుపులో కత్తెర ఉన్నట్లు ఎక్స్‌రే ద్వారా బయటపడింది. ఏలూరు బోధనాసుపత్రిలో సిజేరియన్ చేసి బిడ్డను బయటికి తీసిన డాక్టర్లు.. ఆపరేషన్‌కు ఉపయోగించిన కత్తెరను కడుపులో ఉంచి కుట్లు వేశారు. దీనిపై ఆసుపత్రి సూపరింటెండెంట్ శశిధర్‌ను వివరణ కోరగా ఈ విషయం వాస్తవమేనని తెలిపారు. ఆసుపత్రిలో జరిగిన సంఘటనపై ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ స్పందించి విచారణ కమిటీ వేశారు.

## ఎర్రమట్టి దిబ్బలు వారసత్వ సంపద

(మొదటిపేజీ తరువాయి)

ఉంది. ఎర్రమట్టి దిబ్బలు ఉన్న ప్రాంతాల్లో బఫర్ జోన్ ఏర్పాటు చేయాలి. దీనిపై వైసీపీ ప్రభుత్వం 48 గంటల్లో చర్యలు ప్రారంభించాలి. వేల సంవత్సరాలుగా ఎర్రమట్టిదిబ్బలు సహజసిద్ధంగా ఏర్పాడ్డాయి. వైసీపీ నేతలకు చిన్నపాటి కనికరం లేదు. రియల్ ఎస్టేట్ వెంచర్లు, ఎర్రమట్టిదిబ్బల్లో నిర్మాణాలు చేస్తున్నారు. ఉత్తరాంధ్రాలో దోపిడీ ఆగాలన్నారు. ఎర్రమట్టి దిబ్బలపై పర్యావరణ ప్రేమికులు దృష్టిపెట్టాలి. ఎర్రమట్టి దిబ్బల సమీపంలో మట్టి తవ్వడానికి వీఎంఆర్డీఏకు ఏం అవసరం?. కలెక్టరేట్ దీనిపై దృష్టి సారించాలి. 1200 ఎకరాలను మొదట నేవీకి ఇస్తే చివరకు 292 ఎకరాలు మిగిలింది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక అవి కూడా అన్యా క్రాంతం అవుతున్నాయని పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ నేత నాదెండ్ల మనోహర్‌తో పాటు సందర్శించారు.

## ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా స్మృతివనం

(మొదటిపేజీ తరువాయి)

జీవిత చరిత్రకు చెందిన చిత్రాలను ప్రదర్శించేలా మిని థియేటర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మిగిలిన మూడు హాల్స్‌లో అంబేద్కర్ బాల్యం, విద్య, ఉద్యోగం, రాజకీయ జీవితం, పోరాటం రాజ్యాంగ నిర్మాణంలోని ఘట్టాలకు సంబంధించిన ఛాయ చిత్రాలను వస్తువులను ప్రదర్శించేందుకు మ్యూజియం ను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రం నుండే కాకుండా దేశ వ్యాప్తంగా సందర్శకులు అంబేద్కర్ విగ్రహ స్మృతి వనాన్ని సందర్శించేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ప్రతిరోజూ దాదాపు వేలాదిమంది పర్యాటకులతో అతిపెద్ద పర్యాటక కేంద్రంగా రూపు దిద్దుకొని చరిత్ర పుటల్లో ఒక పేజీలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ సందర్శకులకు సైతం వేదిక కానున్న స్మృతి వనం పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తూ పలు సూచనలు చేస్తున్నారన్నారు. డిజిటల్ మ్యూజియం, మినీ థియేటర్ నిర్మాణపు పనులు పూర్తిగావచ్చాయని లైటింగ్, గ్రానైట్, పాత్ వే, వాటర్ ఫౌంటైన్, వెహికల్ పార్కింగ్, ఎలక్ట్రిసిటీ పనులు ల్యాండ్ స్కేపింగ్, గ్రీనరీ సుందరీకరణ తదితర పనులను మరింత వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. నిర్మాణా పనులను రానున్న రెండు నెలల్లో పూర్తిచేసి ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. ఏపీ ఐఐసీ చీఫ్ ఇంజనీర్ నరసింహారావు, జోనల్ మేనేజర్ సీతారాం, డిప్యూటీ జోనల్ మేనేజర్ రహీమ్, కెపిసి ప్రాజెక్టు డైరెక్టర్ పి.వాసుదేవరావు. ప్రాజెక్ట్ మేనేజర్లు కె.కృష్ణమోహన్, జావీద్ తదితరులు ఉన్నారు

# మేం వస్తేనే.. రైతులకు మేలు

(మొదటిపేజీ తరువాయి)

వస్తున్నాయా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు రచ్చబండ అనే కార్యక్రమం ద్వారా రైతులతో మాట్లాడే కార్యక్రమన్ని ప్రారంభించారు. జగన్ అసమర్థ పాలన రైతుల పాలిట శాపంగా మారిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పనిచేయకుండా చేశారన్నారు. చాగల్నాడు, పుష్కర ఎత్తిపోతల పథకాలు నిరుపయోగంగా మార్చేశారని మండిపడ్డారు. మళ్లీ మీరు ఓటు వేస్తే మేము అధికారంలోకి వస్తాం.. రైతులకు మేలు జరుగుతుందన్నారు. దేశంలో రైతులపై సరాసరి అప్పు 75 వేలు అయితే.. ఏపీలో మాత్రం 2.40 లక్షల అప్పు ఉందని చంద్రబాబు గుర్తు చేశారు. రైతు భరోసా కేంద్రాలు రైతులపాలిట శాపంగా మారాయన్నారు. వైసీపీ పాలనలో ఒక్క రైతు కూడా ఆనందంగా లేడని స్పష్టం చేశారు. కాటన్ మహనీయుడు ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ నిర్మించారు. పోలవరం పూర్తయ్యి ఉంటే సాగునీరు, తాగునీరు పూర్తిస్థాయిలో అందేవి. జగన్ రివర్స్ పాలన సాగిస్తున్నారు. చివరి భూములకు నీళ్ళు వస్తున్నాయా. టీడీపీ పాలనలో రైతులకే అధికారం ఇచ్చానని చంద్రబాబు తెలిపారు. జగన్ పిచ్చి నిర్ణయాలు అభివృద్ధికి ఆటంకం. ధాన్యం కొనుగోలు చేయలేని జగన్ మూడు రాజధానులు కడతాడట అని ఎద్దేవా చేశారు. కోనసీమ అందాల సీమ అంటూ ఎన్నో సినిమాలు తీశారని చంద్రబాబు గుర్తు చేశారు. కోనసీమలో కొబ్బరికి జగన్ మద్దతు ధర ఇవ్వటం లేదు. జగన్ ఆక్వాసాగును నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శఇంచారు. ఆక్వా సాగు, రైతులు వెంటిలేషన్‌పై ఉన్నారని,... టీడీపీ అధికారంలోకి వస్తే రైతులకు పూర్వ వైభవం తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఏపీలో ఎక్కడ చూసినా గంజాయి పంట మాత్రమే ఉందన్నారు. పంటల భీమా కావాలని రైతులు అడుగుతున్నారు కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి మోగించాననన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు పెంచనని స్పష్టం చేశారు. సోలార్ వ్యవస్థను ప్రోత్సాహిస్తాం. మందుబాబులనూ జగన్ మోసం చేశారని విమర్శించారు. కోనసీమ జిల్లా పర్యటనలో భాగంగా తెదేపా అధినేత చంద్రబాబు రాజమహేంద్రవరం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు టీడీపీ కార్యకర్తలు , అభిమానులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. మార్గంమధ్యలో కడియం మండలం దుళ్లలో కాటన్ దొర విగ్రహానికి పూలమాల వేసి చంద్రబాబు నివాళులర్పించారు. అనంతరం అక్కడి గ్రామదేవత చింతాలమ్మను దర్శించుకొని పూజలు చేశారు. జగన్ పిచ్చి నిర్ణయాలు అభివృద్ధికి ఆటంకం. ధాన్యం కొనుగోలు చేయలేని జగన్ మూడు రాజధానులు కడతాడంట. కోనసీమ అందాల సీమ అంటూ ఎన్నో సినిమాలు తీశారు. కోనసీమలో కొబ్బరికి జగన్ మద్దతు ధర ఇవ్వటం లేదు. జగన్ ఆక్వాసాగును నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆక్వా సాగు, రైతులు వెంటిలేషన్‌పై ఉన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే రైతులకు పూర్వ వైభవం తీసుకువస్తా. ఏపీలో ఎక్కడ చూసినా గంజాయి పంట. జగన్ తిక్క శంకరయ్య పంటల భీమా కావాలని రైతులు అడుగుతున్నారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి మోగించాను. టీడీపీ అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు పెంచను. సోలార్ వ్యవస్థను ప్రోత్సాహిస్తాం. మందుబాబులను జగన్ మోసం చేశారు.' అని చంద్రబాబు మండిపడ్డారు.

### రైతులకు గోనె సంచులు ఇవ్వలేని సీఎం..

### 3 రాజధానులు కడతారా?: చంద్రబాబు

పోలవరం ప్రాజెక్టును సీఎం జగన్ మూలన పడేశారని టీడీపీ అధినేత చంద్రబాబు మండిపడ్డారు. సీఎం జగన్ అసమర్థ పాలన రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. మండపేట రాజారత్నం సెంటర్ నుంచి కలవపువ్వు సెంటర్ వరకు రోడ్ షో నిర్వహించారు. అనంతరం కలవపువ్వు సెంటర్లో నిర్వహించిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. ''పురుషోత్తపట్నం ప్రాజెక్టులో నీరు లేక రైతులు అవస్థలు పడుతున్నారు. వైసీపీ పాలనలో రైతులు అప్పులపాలయ్యారు. రైతు భరోసా కేంద్రాలు రైతుల పాలిట శాపంగా మారాయి. రైతులకు కనీసం గోనెసంచులు కూడా ఇవ్వలేని ఈ సీఎం.. 3 రాజధానులు కడతారా? రాష్ట్రంలో ఆక్వా కల్చర్ వెంటిలేట్ప ఉంది'' అని చంద్రబాబు ధ్వజమెత్తారు.

# ఓటర్ల నమోదు కార్యక్రమం పారదర్శకంగా జరుగుతోంది

- మార్పులు చేర్పులుకు సంబంధించి బిఎల్ఏలతోనే నిర్వహించాలి
- క్లైయిమ్‌ల మీద విచారణ, మార్పులు చేర్పులు తగిన డాక్యుమెంట్లు తో చేయడం జరుగుతోంది
- ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని మండల స్థాయి,నియోజక వర్గ స్థాయిలో అధికారులు పర్యవేక్షిస్తున్నారు
- జాయింట్ కలెక్టర్





చిత్తూరు,ఆగస్టు 16, మనం న్యూస్ : ఓటర్ల నమోదు కార్యక్రమం పారదర్శకంగా జరుగుతోందని, ఒదుకోసంక్షేత్రస్థాయి,మండల స్థాయి, అధికారులను నియమించడం జరిగిందని,బి ఎల్ ఏ లు క్షేత్రస్థా యిలో పరిశీలించాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. మంగళ వారం కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశపు మందిరం లో రాజకీయ పార్టీలకుసంబంధించిన ప్రతిని ధుల తో ఓటర్ల మార్పులు చేర్పుల ప్రక్రియకు సంబంధించి సమావేశం డిఆర్ఓఎన్. రాజశేఖర్‌తో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని పార్టీలు ఇప్పటికే బి ఎల్ ఏ లను నియమించు కోవడం జరిగిందని ఓటర్ల నమోదు మార్పులు చేర్పులు సంబంధించిన ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయి లో బిఎల్వోలు పనిచేస్తున్నారని అదే విధంగా మండల స్థాయి నియోజకవర్గ స్థాయి అధికారులను పర్యవేక్షణ కోసం నియమించడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు ఈ ప్రక్రియ దాదాపు 45 శాతం పూర్తి అయిందని వేగవంతంగా చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ కార్యక్రమం ఆఫ్ లైన్ విధానంలో జరుగుతో ందని తర్వాత ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ ప్రక్రియ లో ప్రధానంగా సపోర్టెడ్ డాక్యు మెంట్లు వచ్చిన తర్వాత నేనిర్వహించడంజరుగుతుందని మార్పులు చేర్పులు విషయం లో బి ఎల్ ఏ లు బి ఎల్ ఓ లతో కలిసి నిర్వహిస్తున్నారన న్నారు. ఎక్కడ ఇటు వంటి ఫిర్యాదులు వచ్చిన వెంటనేస్పందించడం జరుగుతుందనన్నారు. తొలగింపులు జరగాలంటే తప్పనిసరిగా వారికి సమాచారం అందజే యడం జరుగుతుందని అంటూ ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు విష యంలో ఎటువంటి అజాగ్రత్తలు ఉండవనన్నారు. ఇంకా ఏవైనా సమాచా రాలు అవసరం అయితే ఓటర్ హెల్ప్ లైన్ ద్వారా కూడా పరిశీలిం చుకోవచ్చుననన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి తరపున లోకనాథన్, భాస్కర్, సిపిఐ నాగరాజన్, సిపిఎం సురేంద్ర, కాంగ్రెస్ నుంచి పరదేశి, టిడిపి నుంచి సురేంద్ర కుమార్, వైఎస్ఆర్సిపి నుంచి ఉదయ్ కుమార్ లు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి ముందు డోర్ నంబర్ స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయండి

- తిరుపతి ఓటర్ నమోదు అధికారి హరిత ఐఏఎస్



తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 16, మనం న్యూస్: నగరం లోని ప్రతి ఇంటి ముందు ఎన్నికల డోర్ నంబర్, మునిసిపల్ డోర్ నంబర్ స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని ఎన్నికల అధికారులను తిరుపతి ఎన్నికల ఓటర్ నమోదు అధికారి, నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్ అదేశించారు. ఓటర్ల జాబితా పై నగరపాలక సంస్థ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఇంటింటి సర్వే, ఓటర్ల జాబితా పై రాజకీయ పార్టీల నాయకులు ఇచ్చిన సలహాలు తీసుకున్నారు. ఈ సంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 21 వ తేదీకి ఇంటింటి సర్వే పూర్తి అవుతుందన్నారు. బి.ఎల్. ఓ లు, బి.ఎల్. ఏ లతో కలసి సర్వే పక్కగా చేస్తున్నారని అన్నారు. మీకు ఎటువంటి అను మానాలు ఉన్న తమ అధికారులను కలసి నివృత్తి చేసుకోవాలని అన్నారు. నగరంలో అన్ని ఇండ్ల వద్ద ఇప్పటికే ఎన్నికల డోర్ నంబర్, మునిసిపల్ డోర్ నంబర్లను వేశారన్నారు. వాటిని ఇంకా స్పష్టంగా కనిపించేలా పెయింట్ తో వేయించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళిశ్వర్ రెడ్డి, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, తహశీల్దార్ వెంకటరమణ, డి.టి. జీవన్, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మండల మహిళ సమైక్య సర్వసభ్య సమావేశం

- 2022-2023 ఆర్థిక ఆదాయం రూ.20.17 లక్షలు
- మండల మహిళ సమైక్య అధ్యక్షురాలుగా తరంగిణి




చంద్రగిరి, ఆగస్టు 16, మనం న్యూస్ : 2022--2023 సంకి ఆర్థిక ఆదాయం రూ20.17 లక్షలు మండల మహిళ సమాఖ్య తెలిపారు. బుధవారం స్థానిక మండల మహిళా సమైక్య కార్యాల యంలో మండల మహిళా సమైక్య, మరియు పొదుపు సంఘాల లీడర్లు సమావేశం ఐబి డిపిఎం మాధవి అధ్యక్షతన జరిగింది. ఇందులో భాగంగా ఆమె మాట్లాడుతూ మహిళ సంఘం సభ్యులు వారి గ్రూపు లీడర్లు ప్రతి సంవత్సరం మారాలని కానీ పక్షంలో రెండేళ్లకు తప్పనిసరిగా మారాలని మహిళా సంఘ లీడర్లకు సూచించారు. ఈ సమావేశంలో మహిళా సంఘ లీడర్లు కలిసి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా తరంగిణి ఎన్నుకు న్నారు. మండల మహిళ సమాఖ్య పాలకవర్గ సభ్యులు 12 మంది ఎన్నుకున్నారు. అదేవిధంగా అధికారులను 5 మందిని ఎన్నుకు న్నారు. ఈ క్రమంలో టాటా క్యాన్సర్ హాస్పిటల్ వారిచే మహిళ లకు క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సరిత, సిసిలు ఆశా, ధనంజయ, గిరి, సుధాకర్, అరుణ, శ్రీనిధి మేనేజర్ సురేష్, సమైక్య అకౌంటెంట్ జమీల, మండల సమైక్య పరిధిలోని 52 గ్రామ సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

## తిరుపతిలోని పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి

- టీటీడీ చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి



తిరుపతి, ఆగస్టు 16, మనం న్యూస్: తిరుపతి నగరపాలక సంస్థలో టీటీడీ చేపడుతున్న అభివృద్ధి పనులపై టీటీడీ చైర్మన్ భూమన కరుణా కర రెడ్డి బుధవారం మునిసిపల్ కార్యాలయంలో టీటీడీ, మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులతో నగర మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ లతో కలిసి సమీక్షించారు. మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్ నగరంలో జరుగుతున్న పనుల వివరాలను చైర్మెన్ భూమన దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ టీటీడీ నిర్వహణలో ఉన్న 13 ప్రధాన రోడ్ల ఆధునీకరణ, డ్రైన్లు, ఫుట్ పాత్ ల నిర్మాణం, ఇతర మరమ్మతులు వంటి అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని టీటీడీ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పనులకు గానూ 31 కోట్ల రూపాయలు మంజూరు కాగా, ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు నగర పాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం వెంటనే అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. వీటికి టీటీడీ పాలక మండలి తొలి సమావేశంలో అనుమతులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా వారం రోజుల్లోపే యుద్ధ ప్రాతిపదికన హైమాస్ట్ లైట్స్ వేయాలని టీటీడీ అధికారులకు భూమన సూచనలు జారీ చేసారు. ఏఐఆర్ బైపాస్ రోడ్డులో వరదనీరు నిలవకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. చెర్లోపల్లి నుంచి చిత్తూరు, నాయుడుపేట 150 అడుగుల హైవే రోడ్డును అనుసంధానం చేస్తూ వకుళామాత ఆలయం వరకు ప్రతిపాదించిన మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. ఇందుకోసం ముఖ్యంగా భూసేకరణతో పాటు టెండర్ల ప్రక్రియ, ఇతర సాంకేతిక అవరోధాలను అధిగమిచాలని సూచించారు. శ్రీనివాస కళ్యాణ మండపాలు వద్ద ఆర్చిని తొలగిస్తూ, పూర్తి స్థాయిలో ఆధునీకరించాలని, రాకపోకలకు వీలుగా రెండు పెద్ద గేట్లను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా శ్రీనివాస కల్యాణ మండపాల వద్ద ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, ఇక్కడి డ్రైన్లునూ ఆధునీకరి ంచి, వరద నీరు పొంగకుండా చర్యలు చేపట్టాలని టీటీడీ ఇంజినీరింగ్ అధికారులను భూమన ఆదేశించారు. గోవిందరాజ స్వామి కళాశాల చుట్టూ డ్రైన్లు అస్థవ్యస్థంగా కాకుండా, డ్రైన్ వ్యవస్థను మెరుగు పరచాల న్నారు. ఇందులో భాగంగా టీటీడీ, మునిసిపల్ ఇంజినీర్లు సంయుక్తంగా పరిశీలన చేసి కార్యాచరణ రూపొందించాలన్నారు. కొత్తగా చేపట్టనున్న కేటీ రోడ్ ఆధునీకరణ పనుల విషయంలో ముందస్తుగా డెక్ లను ఏర్పాటు చేస్తామని భూమన దృష్టికి టీటీడీ ఇంజినీరింగ్ అధికారులు తీసుకొచ్చారు. దీనివల్ల వేసిన రోడ్లను, ఫుట్ పాత్ లను పదేపదే పగులగొట్టడం, గుంతలు తీయడం వంటి అవసరాలు తలెత్తకుండా ఉంటాయని టీటీడీ ఇంజినీరింగ్ అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలోనే శ్రీనివాసం సముదాయం వద్ద ఉన్న అండర్ పాస్ ను శ్రీనివాసం సముదాయం వరకూ పొడిగించాలని, అదేవిధంగా శ్రీనివాసం సముదాయానికి దగ్గరలో శ్రీనివాససేతు వారధి ల్యాండింగ్ ఉన్న కారణంగా ప్రమాదాల నివారణ చర్యల కింద శ్రీనివాసం సముదాయం ప్రధాన గేట్ ను మార్పు చేస్తూ, మరొక కొత్త గేట్ ను ఏర్పాటు చేయా లన్నారు. ఇందుకోసం 4.5 కోట్ల రూపాయలు మంజూరైనట్లు భూమన చెప్పారు. రామానుజం సర్కిల్ వద్ద ఇప్పుడున్న చోటే భారీ సైజుతో రామానుజం వారి మరో కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానముల చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి ఆదేశించారు. ఈ సమావేసంలో తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, టీటీడీ సాంకేతిక సలహాదారు రామచంద్రా రెడ్డి, సీఈ నాగేశ్వర రావు, మునిసిపల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, ఏసి సునీత, డిసి చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాజ్‌పేయి జీవితం అందరికీ ఆదర్శం

- శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్




శ్రీకాళహస్తి, ఆగస్టు 16, మనం న్యూస్ : భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులలో ముఖ్యులు, మాజీ ప్రధాన మంత్రి,భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి వర్ధంతి ని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ కూడలి వద్ద భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి అయన కు ఘన నివాళులు అర్పించారు.ఈ సంద ర్భంగా కోలా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ అటల్ బిహార్ వాజ్ పేయి రాజకీయ జీవితం, నిజ జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నా రు. మచ్చలేని మహానాయకుడుగా, అజాతశత్రువుగా, ప్రధానమంత్రిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు.జాతీయ రహదారులు నిర్మించ డంలో ఆయన ఎంతో కృషి చేశారు అని కొనియాడారు. భారతీయ జనతా పార్టీ ఏ విధంగా ఉండాలో అని అనుకొన్నారో దానిని ప్రధాన మంత్రి నరేం ద్ర మోడీ ఆచరించి ఆయన ఆశయాలను నెరవేరుస్తూ నిజమైన ఘన నివాళులు అర్పిస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కండ్రిగ ఉమా, కో కన్వీనర్ మేళాగారం. సుబ్రహ్మణ్యం రెడ్డి, పట్టణ అధ్య క్షులు గరికపాటి రమేష్ బాబు, మండల అధ్యక్షులు వేడం కృష్ణయ్య, సీనియర్ నాయకులు సొట్ట కుమార్, కుప్పా ప్రసాద్, కొండే టి గోపాల్, కోనేటి అయ్యప్ప, పుణ్యం ఢిల్లీ కుమార్,ఇమిడి సెట్టి మోహ న్ రావు, ఎస్ వి రమణ, మోహన్ రావు, పగడాల ప్రతాప్, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీల్లో వసతులు కల్పనపై దృష్టి పెట్టండి

- రామచంద్రారెడ్డి



తిరుపతిటౌన్, ఆగష్టు 16, మనం న్యూస్: జగనన్న కాలనీల్లో వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని, మంజూరైన గృహాలు పెండింగ్ లేకుం డా పురోగతిలో వుండాలని, క్షేత్రస్థాయి ఇబ్బందులు తెలియజేయాలని గృహనిర్మాణ సంస్థ ఓ.ఎస్.డి. రామంచంద్రా రెడ్డి సూచించారు. బుధవా రం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లో జిల్లాలో గృహనిర్మాణలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గృహనిర్మాణ సంస్థ ఓ.ఎస్.డి. రామంచంద్రా రెడ్డి ఎం.పి.డి.ఓ.లతో, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఓ.ఎస్.డి. రామంచంద్రా రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే గృహాలు నిర్మించుకున్న వారు తప్పనిసరి ఇళ్ళల్లో వెస్ట్ వాటర్ వెళ్ళడానికి సోక్ పిట్స్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. జగనన్న కాలనీల్లో వసతులు విద్యుత్, నిర్మాణాలకు నీటిసదుపాయం, బిల్డింగ్ మెటీరియల్ అందుబా టులో ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. కేటగిరి 3 ఆప్షన్ లబ్దిదారుల గృహాల కాంట్రాక్టర్ పురోగతి జరిగిన వెంటనే స్టేజ్ వైజ్ బిల్లులు అప్ లోడ్ చేయాలనీ సూచించారు. క్షేత్ర స్థాయిలో ఇబ్బందులువున్న వాటిని తెలియజేయాలని ప్రతి శనివారం అక్కడికి వెళ్లి పరిష్కరించడానికి రానున్నామని అన్నారు. గృహనిర్మాణాల ప్రాధాన్యత వివరించి లబ్దిదారులకు అవగాహన కల్పించాలని నరేగా లో 90 రోజుల పనిదినాల మొత్తాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల వారిగా పురోగతి సమీక్షించి పలు సూచనలు చేసారు. ఈ సమీక్ష లో పిడి హౌసింగ్ వెంకటేశ్వర రావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ విజయకుమార్ , అన్నిమండలాల ఎం.పి.డి.ఓ లు, ఇంజనీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రామ కుప్పం సబ్ ఇన్‌స్పెక్టర్‌ని కలిసిన కళ్యాణ్ ఫౌండేషన్ అధినేత

కుప్పం, ఆగస్టు 16, మనం న్యూస్: రామకుప్పం మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్ వి.శ్రీనివాస్ ని మర్యాద పూర్వకంగా కలిసిన కళ్యాణ్ ఫౌండే షన్ సొసైటీ అధినేత డా.ఎం.పవన్ కళ్యాణ్ .ఈ సందర్భ ంగా పవన్ కళ్యా ణ్ ఎస్ఐతో తమ ఫౌండేషన్ యొక్క కార్యక్రమాల గురించి తెలిపా రు. తరువాత ఎస్ఐకి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి వచ్చినందుకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సభ్యుడు అశోక్ పాల్గొన్నారు.



## కుటుంబ కలహాలతో ఫ్యాన్‌కు ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

- భర్తే కారణం అంటున్న కుటుంబ సభ్యులు



బంగారుపాలెం, ఆగస్ట్ 16, మనం న్యూస్ : బంగారుపాలి మండలంలోని తగ్గువారి పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ కాలనీ సమీపున ప్రైవేట్ డాక్టర్ భార్య శారద 41. వయసుగల చిత్తూరు డిఎంహెచ్వో ఆఫీసులో జూనియర్ అసిటిగా పని చేస్తున్న శారద అనే మహిళ మృతి చెందినట్లు పోలీసుల కథలు మేరకు వివరాలుఇలా ఉన్నది. అప్పుడప్పుడు అతని భర్త బాబు శారదను హింసించేవాడు. బుధవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో భార్యాభర్తల మధ్య శారద ఎవరు లేని సమయంలో ఇంటి తలుపులు కుడివేసి ఫ్యాన్కు ఉరేసుకొని సిఐ నాగరాజు రావు తెలిపారు. శారదాను తన భర్త బాబు ఎక్కువ హింసించేవాడు. డాక్టర్ బాబును పోలీసులు అరెస్టు చేశారు.

## రాత్రికి రాత్రి మాయమైన దశాబ్దాలైన పెద్ద పెద్ద కర్పూరం చెట్లు



శాంతిపురం, ఆగస్టు 16, మనం న్యూస్: రాళ్ళబూదుగూరు జూని యర్ కళాశాల పక్కన ప్రైవేటు వ్యక్తులు లేవుట్ వేయడానికి రోడ్డుకు సంబందించిన రోడ్డు పక్కన దశాబ్దాలైన పెద్ద పెద్ద కర్పూరం చెట్లను రాత్రికి రాత్రే ట్రాక్టర్లు జేసిబి లు పెట్టుకొని నరికి తరలించి ఏ చెట్లు లేనట్లు భూమి చదునుచేయడం జరిగింది. ఇంత బహిరంగంగా ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం జరుగుతున్న అధికారులు దృష్టి సాధించకపోవడం కొసమెరుపు, ఈ వ్యవహారం మొత్తం నాయకులు అధికారుల అండదండలతో జరుగుతున్నదా అనే సందేహం, అదేవిధంగా ఏవరైన రైతులు పోలాలకో లేద వారి సొంతంగా ఇళ్లు కట్టుకోవడానికి వాళ్లని వారి ట్రాక్టర్లను జేసిబి లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్లో కంప్లేంట్లు ఇచ్చి చేతులు అధికారికంగా లక్షల్లో అపరాధ రుసుం వసూలు వేసి అనదికారంగా డబ్బులు వసూలు చేసే ప్రభుత్వ అధికారాలు వారం రోజులుగా బహిరంగంగా రోడ్డు పక్కనే విచ్చల విడిగా చేరువులను ధ్వంసం చేస్తూ అక్రమంగా మట్టి తోలుతుంటే ఈ ప్రభుత్వం అధికారులు చోద్యం ఏందుకు చూస్తున్నారు సామాన్య ప్రజలకు ఒక చట్టం వ్యాపారస్తులుకు ఒక చట్టం ఉందా లేకుంటే అధికారులు ఇలా చూసి చూడనట్లు ఉంటే అధికారులను ఏమనుకోవాలి వారికి లొంగిపోయి సహకరిస్తున్నారు అనుకోవాల లేక అధికార పార్టీ వారి ఒత్తిడికి ఇలా చేస్తున్నారు అని సామాన్య ప్రజలకు అనుమానాలు వస్తున్నాయి.

## చిరుత దాడిలో ఆవు మృతి

- భయాందోళనకు గురవుతున్న అటవీ ప్రాంత రైతులు



కుప్పం, ఆగస్టు 16, మనం న్యూస్ : రామకుప్పం మండలం సంబంధించి సరిహద్దు అటవీ ప్రాంతమైన పంద్యాలమడుగు గ్రామంలో చిరుత దాడి చేసిన ఘటనలో ఆవు మృతి చెందింది. ఆ గ్రామానికి చెందిన రైతు సోమారెడ్డికి చెందిన అవుపై మంగళవారం రాత్రి ఓ చిరుత దాడి చేసి చంపేసింది. దీంతో చిరుత సంచారం పై ఆ అటవీ సరిహద్దు ప్రాంత గ్రామస్తులు భయాందోళనలకు గురవుతు న్నారు. ఇదిలా ఉండగా రైతు సోమారెడ్డి పశువుల కొట్టం సమీపంలోని పొలాలలో చిరుత సంచరించిన ఆనవాళ్లు కనిపించడంతో ఆ ప్రాంతంలోని రైతులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో కుప్పం నియోజకవర్గ పశ్చిమ విభాగం అటవీ శాఖ సిబ్బంది చిరుత సంచరించిన ప్రాంతాలలో వాటి కదలికలను, పాదముద్రలను పరిశీలించారు. కొద్దిరోజుల క్రితం 89 పెద్దూరు గ్రామ సమీపంలో వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగల ఉచ్చులో చిక్కుకుని మృతి చెందిన ఓ చిరుత పులిని అటవీ శాఖ అధికారులు కనుగొన్న విషయం పాఠకులకు విధితమే. దీంతో ఆ అటవీ ప్రాంత రైతులు మరో చిరుత పులి రైతు సోమారెడ్డి పాడి ఆవును చంపి వేయడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ తమ ప్రాంతంలో చిరుతపులులు సంచరిస్తున్నాయంటూ భయ భ్రాంతులకు గురవుతున్నారు. కాగా మంగళవారం చిరుత దాడిలో మృతి చెందిన వాడియావుకు స్థానిక మండల పశువైద్యాధికారి పోస్టు మార్టం నిర్వహించారు.

## వార్డుల్లో టీడీపీ కరపత్రాలు పంపిణీ



శ్రీకాళహస్తి, ఆగస్టు 16, మనం న్యూస్ : శ్రీకాళహస్తి పట్టణంలోని 16, 17వ వార్డుల్లో టీడీపీ నాయకులు బుధవారం మినీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. శ్రీ కాళహస్తి పట్టణ అధ్యక్షుడు జి విజయ్ కుమార్, పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతమ్మ, 16 వ వార్డు మాజీ కౌన్సిలర షేక్ బషీర్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షఫీ,తిరుపతి పార్లమెంట్ మైనారిటీ కమిటీ సభ్యులు జిలాని భాష, చాంద్ బాషాల ఆధ్వర్యంలో కరపత్రాలను ఇంటిం టికి తిరిగి పంచి పెట్టారు. టీడీపీని అందరించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు గోపీనాథ్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మిన్నల్ రవి తిరుపతి పార్లమెంటు ఎస్టి సెల్ అధ్యక్షులు సుబ్బయ్య డివి నారాయణ , పట్టణ యువత అధ్యక్షులు హేమంత్ కుమార్‌ఖాదర్ బాషా, మస్తాన్ ,ముని రాజా యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, వజ్రం కిషోర్, జాకీర్, అస్మత్, ముజీబ్ హరిబాబు, పురుషోత్తమ నాయుడు , అనూష పద్మావతి, తులసి, అమరావతి ద్రాక్షాయణి, వెంకయ్య, రవీందర్ నాయుడుపాల్గొన్నారు.

## నందికొట్కూరు చరిత్ర

## తిరగరాసిన నేత బైరెడ్డి సిద్దార్థ రెడ్డి

నందికొట్కూరు ప్రతినిధి ఆగస్టు 16 మనం న్యూస్: నందికొట్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ముస్లిం మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన మహిళ షేక్ రాకు కేటాయించడం అభినందనీయమని, నందికొట్కూరు నియోజకవర్గంలో 50 ఏళ్ల చరిత్రను తిరగరాసిన యువ నాయకుడు రాష్ట్ర శాఖ చైర్మన్ , వైకాపా యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్దార్థ రెడ్డి అని మైనార్టీ నాయకులు అబూబక్కర్, మున్సిపాలిటీ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, కిరాణం మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు వైకాపా సీనియర్ నాయకులు మన్సూర్‌లు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని పటేల్ సెంటర్లో నందికొట్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పదవి ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన షేక్ రహత్ కు కేటాయిం చడంతో వైకాపా నాయకులు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అబుబక్కర్, జబ్బార్, మన్సూర్, ఉస్మాన్ బేగ్‌ల అధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నా బిడ్డను.. మీ బిడ్డగా ఆదరించండి

- భవిష్యత్తు విజన్ కలిగిన యువకుడు తండ్రి అడుగుజాడల్లో నడిచే తనయుడు
- ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చిరస్మరణీయం
- గడప గడపలో.. ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో.. చెవిరెడ్డి లక్ష్మి

తిరుపతి రూరల్, ఆగస్టు 16, మనం న్యూస్: బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని మీ బిడ్డగా ఆదరించండి.. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా అఖండ మెజారిటీతో గెలిపించి అక్కున చేర్చుకోవాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి ప్రజలను కోరారు. బుధవారం తిరుపతి రూరల్ మండలం పరిధిలోని సి.మల్లవ రంలో గడప గడపలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహిం చారు.మహిళలు ఆమె వెంట గడప గడపకు పర్యటించా రు.ప్రతి ఇంటా చెవిరెడ్డి లక్ష్మికి ఆత్మీయ స్వాగతం లభించింది.పూలమాలలతో ఘనంగా సత్కరించడంతో పాటు హార తులు పట్టి అభిమానాన్ని చాటుకున్నారు.మహిళలు కుంకుమ బొట్టు పెట్టి గౌరవించారు.ఈ సందర్భంగా చెవిరెడ్డి లక్ష్మి మాట్లాడుతూ గత ఎన్నికల్లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆదరించారు.ప్రజలు ఎంతో నమ్మకంతో తనను ఎన్నుకున్న ప్రజలకు సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో,జగనన్న సహకారంతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రతి పల్లెలో అభివృద్ధి పనులకు నాంది పలికారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించండి తండ్రికి తగ్గ తనయుడుగా అందరికీ అందుబాటులో ఉండి మంచి చేస్తారు. అంటూ చెవిరెడ్డి లక్ష్మి గడప గడపలో ఓటర్లను అభ్యర్థించారు.వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడిగా ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎన్నికల బరిలో నిలుస్తున్నారని పేర్కొన్నారు.అందరికీ అందుబాటులో ఉంటూ మంచి చేస్తారని చెవిరెడ్డి లక్ష్మి వివరించారు. మునుపెన్నడూ లేని విధంగా సి.మల్లవరం పంచాయతీలో అభివృద్ధికి ఎమ్మెల్యే బాటలు వేశారని కొనియాడారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొక్కల భారతి,వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మొక్కల తిమ్మారెడ్డి,ఎంపీటీసీ సుభాషిణి, సీనియర్ నాయకులు కేశవ మూర్తి,కరీముల్లా,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసు

- సిబిఐకి అప్పగించాలన్న పిటిషన్
- తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు

విజయవాడ, ఆగస్టు 16 (మనం న్యూస్): దళితుడు అయిన మాజీ డ్రైవర్‌ను చంపి, డోర్ డెలివరీ చేసిన కేసును సీబీఐకి ఇవ్వాలన్న పిటిషన్‌పై హైకోర్టు వాదనలు ముగిశాయి. తీర్పును హైకోర్టు ధర్మాసనం రిజర్వ్ చేసింది. అనంత్‌బాబు కేసును సీబీఐకి అప్పగించాలని కోరుతూ హతుడు డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు పిటిషన్ దాఖలు చేశారు. వీరి తరపున వాదనలు వినిపించిన లాయర్ జడ శ్రవణ్ కుమార్ పోలీసులు అసలు దర్యాప్తు జరపలేదని ఆధారాలను తుడిచేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సీసీ పుటేజీ వివరాలు తెలుసుకునేందుకు కూడా ప్రయత్నించలేదు. ఈ సందర్భంగా సీసీ పుటేజ్‌లో ఉన్నవారిని ఎందుకు కేసులో చేర్చలేదని హైకోర్టు ప్రభుత్వం తరపు న్యాయవాదిని ప్రశ్నించారు. కేసులో పోలీసులు లోతుగా దర్యాప్తు చేయలేదని.. సహ నిందితుల్ని వదిలేశారని ఆరోపించింది. ఈ కేసు విచారణ సందర్భంగా కేసు వివరాలు సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు ప్రభుత్వం సమర్పించింది. ఈ పిటిషన్‌పై విచారణలో హైకోర్టు కీలక ప్రశ్నలు లేవనెత్తింది. సింగిల్ జడ్జ్ ఉత్తర్వులకు అనుగుణంగా అనుబంధ చార్జ్‌షీట్ లేదని హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసును సీబీఐ విచారణకు అప్పగించాలని అతని తల్లిదండ్రులు వేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది.ఈ హత్య కేసులో నిందితుడుగా ఉన్న ఎమ్మెల్సీ అనంతబా బు పోలీసుల దర్యాప్తును ప్రభావితం చేస్తున్నారని ధర్మాసనం దృష్టికి శ్రవణ్ తెచ్చారు. సింగిల్ జడ్జ్ ఆదేశించినా సీసీటీవీ పుటేజ్‌లో ఉన్నవారు ఎవరో పోలీసులు కనుక్కోకపోవడంపై అభ్యంతరం హైకో ర్టు అభ్యంతరం తెలిపింది. హత్యలో వారి పాత్ర లేదని ఎలా నిర్దార ణకు వచ్చారని ధర్మాసనం ప్రశ్నించింది. వివరాలను అదనపు చార్జ్‌షీ ట్‌లో ఎందుకు పేర్కొన లేదని పోలీసులను హైకోర్టు ప్రశ్నించిం ది. దీనిపై వివరణ ఇవ్వాలని పోలీసులను హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. తాజాగా విచారణలో పిటిషనర్ల తరపు లాయర్ అవే అంశాలను ప్రత్యే కంగా ప్రస్తావించారు. మరో వైపు అనంతబాబు తరపులాయర్ ఈ కేసును సీబీఐకి ఇవ్వొద్దని వాదించేందుకు ప్రయత్నించారు. కానీ ఆయన వాదనలు వినేందుకు హైకోర్ట ధర్మాసనం అంగీకరించలేదు. తీర్పును రిజర్వ్ చేసింది. మాజీ డ్రైవర్ హత్య కేసులో అనంతబాబు ప్రస్తుతం బెయిల్ మీద ఉన్నారు. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అనంతబాబును అరెస్టు చేసి.. 90 రోజులు దాటి పోయిందని పోలీసులు దర్యాప్తు చేయడం లేదని అందుకే బెయిల్ ఇవ్వాలని కోరారు. ఏవో కారణాలు చెప్పి.. ఛార్జిషీట్ దాఖలు చేయడం బెయిల్ ఇవ్వాలని కోరడంతో.. అనంతబాబుకు బెయిల్ మంజూరు చేసింది. పోలీసులు ఉద్దేశపూర్వకంగానే దర్యాప్తు చేయడం లేదని.. అనంతబాబు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. నంతబాబు ఏపీ అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే కావడంతో ఈ హత్య సంచలనం సృష్టించింది. నిందితుడ్ని కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ కేసులో అనంతబాబు తాను హత్య చేసినట్లుగా అంగీకరించారు. కానీ ఆయన ఒక్కరే కాదని.. వెనుక ఇంకా చాలా మంది ఉన్నరన్న ఆరోపణల ప్రకారం పోలీసులు లోతైన దర్యాప్తు చేయలేదు.

# పత్తికొండ టికెట్ మళ్లీ శ్రీదేవికేనా?

# వచ్చే ఎన్నికల్లో వైసిపి సెంటిమెంట్ పని చేస్తుందా?

కర్నూల్, ఆగస్టు 16, మనం బ్యూరో : ఉమ్మడి కర్నూలు జిల్లాలో, అధికార వైఎస్ సీపీకి 2019 ఎన్నికల సెంటిమెంట్ వచ్చే ఎన్నికలలో పనిచేస్తుందా ?లేదా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. అయితే అదే సెంటిమెంటుతో ముందుకెళ్లేందుకు వైఎస్ఆర్సిపి అధిష్టానం సమాయత్తమవుతోంది.ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2009 సంవత్సరంలో హెలికాప్టర్ ప్రమాదంలో కర్నూలు జిల్లాలోని నల్లమల అటవీ ప్రాంతంలో పావురాల గుట్ట వద్ద మతి చెందిన విషయం తెలిసిందే . అనంతరం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైయస్సార్సీపి ఆవిర్భవించింది. ఆ తర్వాత 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా డోన్ అసెంబ్లీకి వైసీపీ అభ్యర్థిగా బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పేరును వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. అయితే ఆ ఎన్నికలలో వైసీపీకి మెజార్టీ స్థానాలు లభించకపోవడంతో తెలుగుదేశం పార్టీ అధికారాన్ని దక్కించుకుంది.ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టారు .ఆ సమయంలో రాష్ట్ర విభజన కూడా అప్పటి టిడిపికి కలిసి వచ్చింది. టిడిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజాసంకల్పయాత్ర చేపట్టారు.3000 కిలోమీటర్లకు పైగా నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల నుంచి మద్దతు లభించింది.ఒకసారి అవకాశం ఇవ్వాలంటూ ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి చేసిన అభ్యర్థనకు రాష్ట్ర ప్రజలు స్పం దించారు. దాంతో 2019 ఎన్నికల్లో వైసిపి భారీ మెజార్టీతో విజయం సాధించిందిరాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు .2019 ఎన్నికల ముందు రాష్ట్రంలోనే మొదటిసారిగా ప్రజా సంకల్ప యాత్ర సందర్భంగా కర్నూలు జిల్లా పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గా నికి వైసీపీ అభ్యర్థిగా కంగాటి శ్రీదేవి పేరును వైసిపి అధ్యక్షులు జగన్మో హన్ రెడ్డి ప్రకటించారు.దాంతో రాష్ట్రవ్యాప్తంగా సెంటిమెంట్ బాగా పని చేసినట్లు ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. అలాగే జిల్లా వ్యాప్తంగా కూడా మొత్తం 14 అసెంబ్లీ స్థానాలను రెండు పార్లమెంటు స్థానాలను వైసీపీ అభ్యర్థులు దక్కించుకొని జిల్లాలో తెలుగుదేశం పార్టీకి చుక్కలు చూపిం చారు .అదే సెంటిమెంటును 2024లో జరగను న్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రయోగించ నున్నట్లు ఆ పార్టీ వర్గాలు భావి స్తున్నాయి.దాంతో వచ్చే ఎన్నికల్లో కూడా పత్తికొండ అసెంబ్లీ నుంచి వైసీపీ అభ్యర్థిగా కంగాటి శ్రీదేవి రెండోసారి పోటీ చేసేందుకు అధిష్టాన వర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చి నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. అధికా రికంగా ఇప్పటివరకు ఆమె పేరును ఎక్కడ ప్రకటించనప్పటికీ వచ్చే ఎన్నికల్లో మాత్రం ఆమె పేరు ప్రతిపాదించే అవకాశాలున్నట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. పత్తికొండ అసెంబ్లీ నుంచి టిడిపి అభ్యర్థిగా డిప్యూటీ సీఎం కేఈ కష్ణ మూర్తి తనయుడు కేఈ శ్యాంబాబు పోటీ చేసేందుకు సిద్ధమయ్యా రు. దీంతో పత్తికొండ అసెంబ్లీలో మరోసారి పాగా వేసేందుకు కంగాటి శ్రీదే వి నియోజకవర్గంలో విస్తతంగా పర్యటిస్తూ, ప్రజలకు మరింత దగ్గరవుతున్నారు. నియోజకవర్గంలో ఆమెపై అక్కడక్కడ ఆరోపణలు, అస మ్మతి సెగలు రగులుతున్నప్పటికీ లెక్క చేయకుండా దూసుకెల్లడం పట్ల పార్టీ అధిష్టాన వర్గం అనుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది పత్తికొండ అసెంబ్లీ నుంచి పోటీ చేసేందుకు పలువురు వైసిపి నాయకులు ప్రయత్నిస్తున్నప్పటికీ ఎమ్మెల్యే శ్రీదేవి మంచి గ్రేడ్ సాధించడంతో ఆమెకే అధిష్టానం మొగ్గు చూపినట్లు తెలు స్తోంది. దీంతో ఎన్నికలకు మరికొద్ది నెలలు మాత్రమే సమయం ఉండ డంతో నియోజవర్గ సమస్యలపై ఎమ్మెల్యే ప్రత్యేక దష్టి సారించి, వచ్చే ఎన్నికల్లో విజయబావుట ఎగుర వేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.అయితే ముఖ్యమం త్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత వచ్చే ఎన్నిక లలో టిడిపికి అనుకూలిస్తుందని ఆ పార్టీ నాయకులు ధీమాతో ఉన్నారు. వైసిపి ఎమ్మెల్యే చురుకుగా పర్యటిస్తు న్నంతగా టిడిపి ఇంచార్జి కేఈశ్యాంబాబు పర్య టించ కపోవడం నియో జకవర్గం కార్యకర్తల ను నిరు త్సాహపరుస్తోంది. మొక్కుబడిగా అప్పుడప్పు డు కాకుండా వైసీపీకి మిం చి నియోజకవర్గంలో టిడిపి నేతలు పర్య టించి ప్రజాదరణ పొందా ల్సి న ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆ నియో జకవర్గ ప్రజలు ముఖ్యం గా టిడిపి నాయకులు, కార్యకర్తలు భావిస్తు న్నారు. మరి వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఎవరికి మద్దతిస్తార న్నది వేచి చూడాల్సి ఉంది.

## కౌలు రైతులకు విరివిగా రుణాలు ఇవ్వండి

- ప్రతి గురువారం ప్రభుత్వ పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించండి
- పరిశ్రమలు, ఇతర ప్రాధాన్యతా రంగాలకు లక్ష్యం మేరకు రుణాలందించండి
- స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు
- బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలానీ సామూన్

నంద్యాల, ఆగస్టు 16, మనం న్యూస్: వ్యవసాయంపై ఆధారపడి కౌలు చేసుకుంటున్న రైతులకు విరివిగా రుణాలందించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలానీ సమూన్ బ్యాంకర్లను సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా బ్యాంకర్ల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, ఆర్బిఐ ఏజీఎం మహమ్మద్ జైర్ రెహ మాన్, నాబార్డ్ డిడియం సుబ్బారెడ్డి, యూబీఐ రీజినల్ హెడ్ పి.నరసింహారావు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ హెడ్ పిఎస్ నవీన్ కుమార్, ఎల్డియం రవీంద్ర కుమార్, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, తదితర లు, మెప్మా, వ్యవసాయ శాఖలకు సంబంధించిన అధికా రులు తదితర లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ఖరీఫ్‌లో 20,600 మందికి సి.సి కార్డులు జారీ చేశామని వ్యవసాయంపై ఆధారపడి కౌలు చేసుకుం టున్న రైతులందరికీ విరివిగా రుణాలందించాలని బ్యాంకర్లను సూచించారు. కౌలు రైతులను బ్యాంకుల వారీగా లక్ష్యాన్ని కేటా యించి సంబంధిత జాబితాలను బ్యాంకర్లకు అందచేయాలని జిల్లా వ్యవసాయాధికారిని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గురువారం ప్రభుత్వ పథ కాలకు సంబంధించి రుణాల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారు లకు అర్హత మేరకు రుణాలు మంజూరు చేసేందుకు బ్యాంక ర్లు సహకరిం చాలని కలెక్టర్ సూచించారు.అలాగే 132 చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలకు సంబంధించి కేటాయిం చిన లక్ష్యం మేరకు రుణాలందించి యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవే త్తలను ప్రోత్సహించి ఉపాధి కల్పనకు తోడ్పాటును అందించాలన్నారు. జగనన్న బడుగు వికాసం కింద బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థి కంగా నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ప్రాధాన్యతనిచ్చి విరివిగా రుణాలు అందించాలని కలెక్టర్ ఆశించారు. పీఎంఈజీపి, స్టాండ్ ఆఫ్ ఇండియా, ముద్ర స్కీము రుణాలకు సంబం దించి ప్రజల్లో విస్తత అవగాహన కల్పించి అర్హులయిన వారందరికీ రుణాలను అందించడంలో బ్యాంకర్లు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు. జగనన్నతోడు పథకం క్రింద వీధుల్లో చిరు వ్యాపారులు, చేతివత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి పెట్టుబడి కింద వారికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించా రు. చెంచుగూ డెంలలోని ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించి ఖాతాలు లేని చెంచులందరికీ ఖాతాలు ప్రారంభించి బ్యాంకింగ్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ఎల్డిఎంను ఆదేశించారు. వ్యవసాయం, మత్స్యశాఖ, పశుసంపద రంగాలకు లక్ష్యం మేరకు రుణాలు అందించాలన్నారు. నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు రూపొందించి అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఫిష్ ఆంధ్ర పథకం కింద మత్స్య కారులను ప్రోత్సహించి విరివిగా రుణాలు అందజేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, పరిశ్రమల జిల్లా మేనేజర్ శ్రీనివాస యాదవ్ అన్ని సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్ ఆశీస్సులు అందుకున్న తుడా ఛైర్మెన్

తిరుపతి రూరల్, ఆగస్టు 16, మనం న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ(తుడా) ఛైర్మెన్ గా నియమితులైన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు.భూమన కరుణాకర్ రెడ్డిని దుశ్శాలువతో సత్కరించారు.అనంతరం మొక్కను అందజేశారు. తుడా ఛైర్మెన్‌గా నియామక నేపథ్యంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి భూమన కరుణాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న ప్రధాన మంత్రి సోదరులు

శ్రీకాళహస్తి, ఆగస్టు 16, మనం న్యూస్: భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సోదరుడు పంకజ్ భాయ్ మోది కుటుంబ సభ్యులతో కలసి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ దేవి సమేత వాయు లింగేశ్వర స్వామిని బుధవారం దర్శించుకున్నారు. వారికి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు.వేద పండితుల ఆశీర్వాదం తర్వాత స్వామి అమ్మవార్ల తీర్థ, ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కోనేటి అయ్యప్ప, కొండేటి గోపాల్, యువ మోర్చా అధ్యక్షుడు భరత్ కుమార్, చందు రాయల్, శ్రీధర్, రమేష్ నాయుడు, ఢిల్లీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకే ఫ్రేమ్‌లో తండ్రి కొడుకుల చిత్రం

- త్రీడీ ఆర్ట్ ద్వారా చంద్రబాబు లోకేష్ చిత్రం
- లక్ష మెజార్టీ లక్ష్యం అంటూ ఒకే ఫ్రేమ్ లో తండ్రి కొడుకులు చిత్రం

కుప్పం, ఆగస్టు 16, మనం న్యూస్ : గుడిపల్లి మండలం సంబంధించి చిన్న పర్తి కుంటకి చెందిన పురుషోత్తం (పూరి ఆర్ట్స్) త్రీడీ ఆర్ట్ ద్వారా ఒకే ఫ్రేమ్‌లో తండ్రి కొడుకుల చిత్రాన్ని వేసి మరో మారు తన ప్రతిభను చాటుకున్నాడు కుప్పం పూరి ఆరట్స్ పురుషోత్తం. చిత్తూరు జిల్లా కుప్పంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు లక్ష మెజార్టీ లక్ష్యంగా టిడిపి శ్రేణులు ముందుకు సాగుతుండగా యువగళం ద్వారా నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న నేపథ్యంలో కుప్పంకు చెందిన పూరి ఆరట్స్ పురుషోత్తం తనదైన శైలిలో ఒకే ఫ్రేమ్లో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, నారాలోకేష్ చిత్రాలు వేశాడు. పురుషోత్తం వేసిన త్రీడీ ఆర్ట్ పెయింటింగ్‌లో చంద్రబాబు చిత్రాన్ని అద్దంలో చూస్తే నారాలోకేష్ కనబడుతుండగా నారాలోకేష్ చిత్రాన్ని అద్దంలో చూస్తే చంద్రబాబు కనిపించే విధంగా త్రీడీ ఆర్ట్ పెయింటింగ్ వేయగా తండ్రీకొడుకుల చిత్రం ఎంతో బాగుంది అంటూ తెలుగు తమ్ముళ్లు పురుషోత్తమును అభినందిస్తున్నారు. కుప్పం ప్రాంతానికి చెందిన పురుషోత్తం సాల్ట్ ఆర్ట్ ద్వారా మొదట్లో తన ప్రతిభను చాటుకోగా క్రమేనా మ్యాజికల్ ఆర్ట్ 3న పెయింటింగ్ ద్వారా ఎంతో మంది ప్రముఖుల చిత్రాలు వేశారు ఈ నేపథ్యంలో తండ్రి కొడుకులు ఒకే ప్రేమలో ఉన్న త్రీడీ ఆర్ట్ చిత్రం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

## రాజీనామా చేసి మాట్లాడాలి

- ఉండవల్లి శ్రీదేవికి వైసిపి కౌంటర్

గుంటూరు, ఆగస్టు 16 (మనం న్యూస్): తాడికొండ శాసన సభ్యురాలు ఉండవల్లి శ్రీదేవి తన పదవికి రాజీనామా చేసి మాట్లాడాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. పార్టీ బహిష్కరించిన తరువాత బయటకు వెళ్ళి మాట్లాడటం అర్ధరహితమని ఆ పార్టీ నాయకులు వ్యాఖ్యానించారు. తాడికొండ నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున విజయం సాధించిన శాసన సభ్యురాలు ఉండవల్లి శ్రీదేవి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహించిన యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు. యువగళం వేదిక పై అమరావతి రైతులకు మద్దతుగా నిర్వహించిన సభలో కూడా పాల్గొన్నారు. దీంతో ఉండవల్లి శ్రీదేవి వైసీపీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. దీనిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎదురు దాడి చేపట్టింది.

## బాల్య వివాహాల నియంత్రణకు చర్యలు

అమరావతి, ఆగస్టు 16, (మనం న్యూస్):బాల్య వివాహాల నియంత్రణపై యూనిసెఫ్ ప్రతినిధుల బృందంతో ఏపీ సీఎస్ జవహర్ రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. బాల్య వివాహాలను నియంత్రించకుంటే ప్రసూతి మరణాలు సంఖ్యను తగ్గించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. అందుకే ప్రభుత్వం బాల్య వివాహాల నియంత్రణకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి వాటిని పూర్తిగా కట్టడి చేసేందుకు త్వరలో దీనిపై రాష్ట్ర వ్యాప్త ప్రచార అవగాహనా కార్యక్రమాలను చేపట్టనుందని పునరుద్ఘాటించారు. మధ్యలో చదువు మానివేసిన బాలికలను గుర్తించి వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు పెద్దఎత్తున చర్యలు తీసు కోవడం జరుగుతోందని చెప్పారు. బాలికా విద్యను ప్రోత్స హించేందుకు ఇప్ప టికే ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టి అన్ని విధాలా ప్రోత్స హించడం జరుగుతుందన్నారు. బాలికా విద్యను ప్రోత్సహించడంతోపాటు బాల్య వివాహాలను నియంత్రించే లక్ష్యంతో మండలానికి ఒక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను అందుబా టులోకి తెచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతోందని సీఎస్ జవహర్ రెడ్డి పేర్కొన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే వాటిని నియంత్రించేందుకు వీలుగా ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేకంగా ఒక టోల్ ఫ్రీ నెంబరును కూడా అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. బాల్య వివాహాల నియంత్రణలో భాగంగా వివాహ రిజిస్ట్రేషన్లను తప్పనిసరి చేస్తున్నామని సీఎస్ జవహర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో బాల్య వివాహాల నియంత్రణకు సంబంధించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేసేలా అవగాహనను కలిగించేం దుకు రెండు రోజుల్లో రాష్ట్ర స్థాయిలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్టు వెల్లడించారు.

బాల్య వివాహాల నియంత్రణకు సంబంధించిన మార్గదర్శకాలు సిద్ధం అవుతు న్నాయని రాష్ట్ర స్త్రీ శిశు, సీనియర్ సిటిజెన్స్ శాఖ ముఖ్య కార్యదర్శి జి.జ యలక్ష్మి తెలిపారు. హైదరాబాద్ యూనిసెఫ్ చీఫ్ డా.జీలాలెమ్ బి.టా ఫెస్సీ మాట్లాడుతూ.. బాల్య వివహాల నియంత్రణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మురళీకృష్ణ మాట్లాడుతూ ఇప్పటికై దీనిపై 700 మంది జిల్లా అధికారులు, 500 మంది మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు శిక్షణ ఇచ్చామన్నారు. ము ఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, మారుమూల గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్బీసీ స్పెషలిస్ట్ సీమా కూ మార్ మాట్లాడుతూ బాల్య వివాహాల నియంత్రణపై రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,జిల్లా స్థాయిలో జిల్లా కలక్టర్ అధ్య క్షన సమావే శాలు నిర్వహించి అధికారులు అందరికీ ఆదేశాలు జారీ చేస్తా మన్నారు. ఇందుకు సంబంధించి వివిధ లైన్ డిపార్టుమెంట్ అధికారులకు శిక్షణ, ఓరియంటేషన్ కార్యక్రమాలకు చర్యలు తీసుకుం టున్నట్టు తెలి పారు. అలాగే సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారానికి చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు.

## గద్దె సీటు కోసం వైసీపీ కసరత్తు మూడుకు మూడు సీట్లు గెలవడం లక్ష్యం

- పావులు కదుపుతున్న సజ్జల రామకృష్ణారెడ్డి

విజయవాడ, ఆగస్టు 16 (మనం న్యూస్): రాజకీయంగా విజయవాడ నగరం అత్యంత కీలకమయిన నగరం.. కావడంతో ఇప్పుడ అధికార వైసిపి, టిడిపిలు విజయవాడ నగరంలోని మూడు నియోజక వర్గాపై కన్నేశాయి. ఇప్పటి నుంచే అక్కడ గెలుపు కోసం రంగం సిద్ధం చేసుకుంటున్నారు. గత ఎన్నికల్లో రెండు స్థానాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచారు. మూడో నియోజకవర్గం అయిన తూర్పు నియోజక వర్గంలో తెలుగుదేశం శాసన సభ్యుడు గద్దె రామ్మోహన్ ఉన్నారు. ఇప్పుడు ఇరు పార్టీల నేతలు మూడు సీట్లపై కన్నేశారు. విజయవాడ నగరంలోని మూడు సీట్లను దక్కించుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కంకణం కట్టుకుంది. ఇప్పటికే విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో వెలంపల్లి శ్రీనివాసరావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి, మంత్రిగా కూడా పని చేశారు. ఇక విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో మల్లాది విష్ణు, శాసన సభ్యుడిగా గెలుపొందగా, ఆయనకు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా బాధ్యతలను అప్పగించారు. ఇక విజయవాడ తూర్పు నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి ఇంచార్జ్‌గా దేవినేని అవినాష్ ఉన్నారు. ఈ నియోజకవర్గంలో 2019 ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అభ్యర్ధి గద్దె రామ్మోహన్ శాసన సభ్యుడిగా గెలుపొందారు. గద్దె సీటులను గెల్చుకుంటే మూడూ తమ ఖాతాల పడతాయని వైకాపా ప్లాన్. అయితే వచ్చే ఎన్నికల్లో విజయవాడ నగరంలోని మూడు నియోజకవర్గాల్లో ప్రస్తుతం ఉన్న వారికి సీట్లు ఇస్తామని వారిని గెలిపించాలని పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సజ్జల రామకృష్ణా రెడ్డి ప్రకటనతో విజయవాడ లోని మూడు నియోజక వర్గాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న సజ్జల రామకృష్ణారెడ్డి, విజయవాడ నగరంలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో విజయవాడ లోని మూడు నియోజకవర్గాల్లో గెలుపు చాలా ఈజీగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. గతంలో ఉన్న పరిస్థితులుకు భిన్నంగా ఇప్పుడు విజయవాడ చాలా ప్రశాంత వాతావరణం ఉంది. రాజకీయ అల్లర్లు లేవు, దీంతో మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించటం చాలా సునాయాసమని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో పాటుగా ఇప్పటికే రెండు నియోజకవర్గాల్లో పార్టీ విజయం సాధించటం కూడ ప్లస్ పాయింట్‌గా చెబుతున్నారు. మరో నియోజకవర్గంలో పట్టు సాధిస్తే మూడు నియోజకవర్గాల్లో కూడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని ఆ పార్టీ నాయకుల్లో జోష్ నెలకొంది. అదే సమయంలో మూడు నియోజకవర్గాల్లో ఉన్న ప్రతిపక్ష పార్టీల బలం ఎంత అనే విషయం పై కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చర్చ జరుగుతుంది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో తెలుగు దేశం, జనసేన ప్రభావం ఉండే అవకాశాలు ఉన్నాయి. అదే విధంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ ప్రభావం ఎక్కువగా ఉండేందుకు ఛాన్స్ ఉంది.

# నల్లమలలో అన్వేషణ... స్వామి కరుణించకపోడా

- వజ్రం దొరకకపోదా... వందల సంఖ్యలో ఆశపరులు
- పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు.. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా



మహానంది, ఆగస్టు 16, మనంన్యూస్: దట్టమైన నల్లమల అడవి ఆహ్లాదానికే కాదు కనిజసంపదకు నిలయమనే చెప్పవచ్చు. ప్రకతిని అ ద్దంలా చూపించే అడవిని చూసి పర్యావరణ ప్రియులు ఎంతగానో ఆ నందిస్తుంటారు. అంతేకాదు పురాతన చరిత్ర కలిగిన ఆలయాలకు నిల



యమనే చెప్పవచ్చు. పురాతన ఆల యాలు కావడంతో కొందరు ఆశపరు లకు ఆ ప్రాంతాలను నిలయంగా మా ర్చుకున్నారు. అప్పుడుకాదు ఇప్పటి కి ప్పుడే కోటీశ్వరులం కావాలనే వారి కొ రిక రోడ్డున పడేస్తుందని చెప్పకనే చెప్ప వచ్చు. వజ్రాల కోసం వచ్చి ప్రమాదా ల బారిన పడుతున్నారు. అంతేకాదు అడవీప్రాంతం దట్టంగా ఉండటంతో అసాంగిక కార్యక్రమాలకు నిలయంగా మారిందని చెప్పవచ్చు. అధికారులు మాత్రం ఏమి పట్టనట్లు వ్యవహరిస్తు న్నారు. నంద్యాల,ప్రకాశం జిల్లాల సరి హద్దుల్లోని నల్లమల అటవీ ప్రాంతంలో శ్రీసర్వనారసింహ స్వామి ఆలయం ఉంది. స్వామివారు ఇక్కడ స్వయం బుగా వెలిసినట్లు తెలుస్తుంది. పూర్వము ఈ ప్రాంతాన్ని శ్రీకష్ణ దేవరా యలు పరి పాలిం చినట్లు పూర్వికులు చెబుతుంటారు. అప్పటికాలంలో ప్రజల నుండి పన్ను రూపంలో వసూలు చేసిన వజ్ర వైడూర్యాలను శ్రీస ర్వనారసింహ స్వామివార్ల ఆలయ ప్రాంతంలో కొలిచేవారని పూర్వీకుల కథనం. అలా కొలిచే సమయంలో జారిపోయిన వజ్రాలు దొరుకుతున్నా యని తెలు స్తుంది. నిత్యం వందల సంఖ్యలో వచ్చి వజ్రాలకోసం ఈ ప్రాంతంలో అన్వేషణ సాగిస్తుంటారు. ఎక్కువగా ప్రకాశం, అనంతపు రం, కడప, గుంటూరు తదితర జిల్లాల వారే.

### పేకాట ఫుల్...



నల్లమల అటవీ ప్రాంతం ద ట్టంగా ఉండటంతో ఈ ప్రాంతంలో నిత్యం పేకాట ఫుల్ గా జరుగుతు న్నట్లు సమాచారం. ఇతర జిల్లాల నుండి వచ్చి లక్షల రూపాయల లో పేకాట జరుగుతున్నట్లుసమాచారం. అంతే కాదు వజ్రాల అన్వేషణ పేరు తో ఈ ప్రాంతంలో వ్యభిచారం జరు గుతున్నట్లు తెలుస్తుంది. గతంలో గిద్దలూరుకు చెందిన ఒక జంట అడవి ప్రాంతంలో ఉండగా గుర్తు తెలి యని వ్యక్తులు వారిపై దాడి చేసి మహిళను బలాత్కారం చేసేందుకు ప్రయత్నం జరిగింది.కేకలు వేయడంతో సమీపంలోని వజ్రాల అన్వేష కులు వెళ్లడంతో మహిళను వదిలి వెళ్లారు. శిరివెళ్ల మండలం లోని ఒక గ్రామానికి చెందిన కొందరు యువకులు వజ్రాల కోసం వచ్చి వారితో పాటు వచ్చిన యువకుడిని హతమార్చి వాగులోనే పూడ్చివేశ్చారు. ఇటీ వలే గోస్పాడు మండలం యాలూరు కు చెందిన ఒక కుటుంబం వజ్రాల అన్వేషణకు వచ్చారు. వారితో పాటు వచ్చిన యువతి ప్రమాద వశాత్తు కాలువలోని నీటి కుంటలో పడి మతి చెందిన విషయం చోటు చేసు కుంది. ఇలా ఎన్నో నేరాలకు తావిస్తున్న సంబంధిత అధికారులు చర్యలు తీసుకోక పోవడం వారి నిర్లక్షాన్ని ఎత్తి చూపుతుంది.

## ముత్తుకూరు గౌడప్ప గులాం రసూల్ ఖాన్ విగ్రహాలను ఏర్పాటు చేయాలి

- ఆర్వీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్

కర్నూలు, ఆగస్టు 16, మనం న్యూస్ : కర్నూలు నగరం లోని స్థానిక బిర్లా కాంపౌండ్ సర్కిల్లో నూతనంగా నిర్మిస్తున్న కూడలిలో రాయలసీమ నుండి మొట్టమొదటి స్వాతంత్ర సమ రయోధులు ముత్తుకూరు గౌడప్ప,కులం రసూల్ ఖాన్‌ల విగ్ర హాలను ఏర్పాటు చేయాలని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ డిమాండ్ చేశారు. నేడు బిర్లా కాంపౌండ్ వద్ద గల కూడలిలో రాయలసీమ విద్యార్థి పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అశోక్ ఆధ్వర్యంలో ముత్తుకూ రు గౌడప్ప,గులాం రసూల్ ఖాన్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరుతూ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ రాయలసీమ నుండి మొట్టమొదట అంటే 1801 ప్రాంతంలోనే తెర్నేకల్లు గ్రామంలో ముత్తుకూరు గౌడప్ప ఆధ్వర్యంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలను నడిపారని చరిత్రలో రాయ లసీమ నుండి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా దేశంలోనే మొట్ట మొదటి తిరుగుబాటు తెర్నేకంటి ముట్టడి ఉద్యమం కావచ్చు నని పద్దెదురోజుల పాటు పోరాటానికి నాయకత్వం వహించిన వీరుడు ముత్తుకూరు గౌడప్పను బ్రిటిష్ వారు ఊరి తీసి ఊరవాకిలికి వేలాడతీయగా ఉద్యమంలో పనిచేసిన వందలాది మందిని అంతమొందించి గ్రామంలోని కుక్కల బావిలో వేశారని చరిత్ర చెబుతుందని అలాంటి చరిత్రను కనుమరుగు చేయవద్దన్నారు.

## పాము కాటుతో మహిళ మృతి



క్రిష్ణగిరి, ఆగస్టు 16, (మనం న్యూస్): క్రిష్ణగిరి మండల పరిధిలోనిచుంచర గుడి గ్రామానికి చెందిన బో య దస్తగిరమ్మ పాము కా టుతో మతి చెందిన సంఘ టన చోటుచేసుకుంది. భర్త తెలిపిన వివరాల్లోకి వెళితే మతురాలు బోయ దస్తగిర మ్మ కూలి పనుల నిమిత్తం గ్రామానికి చెందిన కొంత మంది కూలీలతో కలిసి లాల్మాన్ పల్లి గ్రామానికి చెందిన చిన్న చెన్నయ్య వేరుశనగపొలం నందు పనిచేస్తుండగా పాము కాటు గురైనట్లు తెలిపారు. బోయ దస్తగిరమ్మను డోన్ ప్రభు త్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి చనిపోయినట్లు నిర్ధారించినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## ప్రతి రైతుకు ఈ పంట నమోదు తప్పనిసరి

పత్తికొండ ఆగస్టు 16 మనం న్యూస్ : పత్తి కొండ డివిజన్ పరిధిలో ఉన్న ప్రతి రైతు ఈ పంట నమోదు తప్ప నిసరిగా చేసుకో వాల ని డివిజన్ వ్యవసాయ సంయుక్త సం చాల కులు విజయ మోహన్ కుమార్ అన్నారు బుధవారం డివిజన్ పరిధిలో పంట పొలాలను సందర్శించి ఈ పంట నమోదు చేసే విధానం పరిశీలించారు ఈ పంట నమోదుప్రతి రైతుకు పక్కాగా సాగుచేసిన ప్రతి రైతుకి మరియు కౌలు రైతులకి తప్పకుండా పంట నమోదు చేయాలని తెలపడం జరిగి నది అలాగే గ్రామంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా మరియు గ్రామ సభల ద్వారా ప్రతి రైతుకి తెలిసేలా సమాచా రాన్ని అందజేసి రైతులందరికీ పంట నమోదు చేయించుకో వాలని చెప్పడం జరిగింది ఈ -పంట నమో దు చేయించు కుని రైతులకు ఉచిత పంటల బీమా కాని మరియు రైతు భరోసా పిఎం కిసాన్ మరియు వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే సబ్సిడీ పథకాలు వర్తించవని చెప్ప డం జరిగింది పంట నమోదులో ఎలాంటి త ప్పులకు తావు లేకుండా రైతులు ఏ పంటలు వేస్తే ఆ పంటలు మాత్రమే పంట నమో దు చేయా లని పంట నమోదు ప్రక్రియ పక డ్బందీగా పూర్తిచేయాలని రైతు భరోసా సి బ్బందికి అయన సూచించడం జరిగినది ఈ కార్యక్రమంలో వ్యవసాయవిస్తర ణాధి కారీ రియాజ్ భాషా రైతు భరోసా సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందజేయండి

- రోడ్లు, భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పి.ఎస్.ప్రద్యుమ్న



కర్నూలు, ఆగస్టు, 16, మనం న్యూస్: సచివాలయాల ద్వారా ప్రజ లకు మెరుగైన సేవలను అందజేయాలని రోడ్లు, భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పి.ఎస్.ప్రద్యుమ్న సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. బుధవా రం కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామ సచివాలయం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, దూపాడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డా.జి.సజనతో కలిసి రోడ్లు, భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్ర టరీ పి.ఎస్.ప్రద్యుమ్న పరిశీలించారు.ఈ సందర్భంగా రోడ్లు, భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ సచివాలయాల ద్వారా మొత్తం ఎంత మేరకు సేవలు అందిస్తున్నారని వాటిలో ఎన్ని సర్వీసులు ఇక్కడ అందజేస్తున్నారని సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సచివా లయాల ద్వారా ఇంటి పన్ను, విద్యుత్ బిల్లులు కూడా చెల్లించే అవకాశం ఉందన్న విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదే విధం గా సచివాలయాల ద్వారా ప్రజలకు పూర్తి స్థాయిలో సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్నకు చెబుదాం ద్వారా వచ్చిన దరఖా స్తులను నిర్ణీత గడువులో నాణ్యతతో పరిష్కరించాలని, సచివాలయానికి వచ్చే ప్రజలతో చిరునవ్వుతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే వైతే త్వరితగతిన పరిష్కరించాలని, పరిష్కారానికి అనువుగా లేని వాటిని వారికి అర్థమయ్యేలా చెప్పడంతో పాటు సరైన ఎండార్స్మెంట్ ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నరు. అనంతరం కంప్యూటర్ డాష్ బోర్డ్ నందు సదరు వివరాలను పరిశీలించారు.కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేస్తూ పాఠశాలలోని 6వ తరగతి క్లాస్ రూమ్ సందర్శించి విద్యార్థులతో ముచ్చటిస్తూ మీ క్లాసులోని ఐఎఫ్పి (ఇంటిగ్రేటెడ్ ఫ్లాట్ ప్యానెల్) ద్వారా క్లాసులు చెప్పుతు న్నారా అని అడుగగా విద్యార్థులు మాకు డిజిటల్ ప్యానల్ ద్వారానే పాఠా లు చెప్తున్నారని తెలిపారు. సదరు తరగతి ఉపాధ్యాయురాలు ఐఎఫ్పి డిజి టల్ ప్యానెల్ ద్వారా విద్యార్థులకు బోధించే విధానం, పాఠ్యాంశాలను ప్రిన్సిపల్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్‌కు వివరించారు. బైజుస్ కంటెంట్ ద్వారా నే పాఠ్యాంశాలను చెప్తున్నామని ప్రిన్సిపల్ సెక్రెటరీ గారికి క్లాస్ టీచర్ వివ రించారు. ప్రభుత్వము సరఫరా చేసిన డెస్కులు ఎలా ఉన్నాయి మీకు బాగా నచ్చాయా అని విద్యార్థులను అడుగగా చాలా బాగున్నాయని విద్యార్థులు సంతప్తి వ్యక్తం చేశారు. అనంతరం 7, 8, 10, తరగతుల మ రియు ఇంటర్ మొదటి సంవత్సరం క్లాసులను ప్రిన్సిపల్ సెక్రటరీ మరి యు కలెక్టర్ పరిశీలిస్తూ టాయిలెట్స్ నిర్వహణ కూడా శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన మాట్లాడుతూ ఈ పాఠశాలకు నాడు-నేడు నిధుల ద్వారా సుందరంగా తీర్చిదిద్దామని ఇంకా అదనపు గదులు నిర్మాణం జరుగుతు న్నాయని జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీకి తెలుపగా నిధులు అవసర మెతే నా దష్టికి తీసుకొచ్చినట్లయితే ప్రభుత్వ దష్టికి తీసుకెళ్తానని ప్రిన్సిపల్ సెక్రెటరీ కలెక్టర్‌కి తెలియజేశారు. దూపాడు గ్రామంలోని అంగన్వాడీ కేం ద్రాన్ని పరిశీలించి పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించడంతో పాటు వారికి అవసరమైన విద్యను కూడా వారికి అందజేయాలని అంగన్వాడీ సిబ్బందిని ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశించారు. అదే విధంగా అంగన్వాడీ కేం ద్రంలో టాయిలెట్స్ కూడా ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాల ని జిల్లా కలెక్టర్ కు సూచించారు.వీరి వెంట ఆర్ అండ్ బీ ఎస్ఈ నాగరా జు, డిటిసి శ్రీధర్, కల్లూరు తహశీల్దార్ రమేష్ బాబు, జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి, సిపిఓ అప్పలకొండ, సెట్కూరు సిఈఓ రమణ, సం బంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భవనంలోని అంతర్గత పనులను త్వరితగతిన పూర్తి చేయండి

- రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పి.ఎస్.ప్రద్యుమ్న



కర్నూలు, ఆగస్టు, 16, మనం న్యూస్ : బళ్లారి చౌరస్తా దగ్గరలో రాగ మయూరి సంస్థ వారు నిర్మిస్తున్న భవనంలోని అంతర్గత పనులను త్వరి తగతిన పూర్తి చేసి మానవ హక్కుల కమీషన్ వారికి అప్పగించాలని స్పెష ల్ ఆఫీసర్, రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పి.ఎస్. ప్రద్యుమ్న రాగమయూరి సంస్థ డైరెక్టర్‌ను ఆదేశించారు. బుధవారం మానవ హక్కుల కమీషన్ కార్యాలయ నూతన భవనాన్ని స్పెషల్ ఆఫీసర్ మరియు రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పి. ఎస్.ప్రద్యుమ్న గారు, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజనతో కలిసి పరిశీలిం చారు. స్పెషల్ ఆఫీసర్, రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పి.ఎస్.ప్రద్యుమ్న మాట్లాడుతూ రాగమయూరి సంస్థ వారు మానవ హక్కుల కమీషన్ కార్యాలయ కొరకు నిర్మిస్తున్న భవన పనులు పూర్తి అయ్యాయని పూర్తి అయిన పనులను పరిశీలించడం జరిగిందని ఇప్పటికే ఎలక్ట్రిసిటీ, వాటర్ కొన్ని ఫర్నిచర్ ఏర్పాటు చేశారని మిగిలిన వాటిని కూడా త్వరితగతిన పూర్తిచేసి మానవ హక్కుల కమీషన్ వారికి అప్పగిం చాలని సెక్రెటరీ, రాగమయూరి సంస్థ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డిని ఆదేశించా రు. నిర్మాణానికి సంబంధించిన బిల్లులను త్వరితగతిన అప్లోడ్ చేయాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులను సెక్రెటరీ, ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన మాట్లాడుతూ మానవ హక్కుల కమీషన్ కార్యాలయ భవ నంలోని పనులు పూర్తి అయినాయని కొంత ఫర్నిచర్ మాత్రమే ఏర్పాటు చేయవలసి ఉందని వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయిస్తామని జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెక్రెటరీకి వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగేశ్వరరావు, రహదారులు, భవనాల శాఖ ఎస్ ఈ నాగరాజు, జిల్లా పరి షత్ సిఈఓ నాసరరెడ్డి, సిపిఓ అప్పలకొండ, తదితర జిల్లా అధికారులు, రాగ మయూరి సంస్థ సిబ్బంది, పాల్గొన్నారు.


## రాష్ట్రంలో జాతీయ రహదారుల నిమిత్తం భూమి సేకరణ పనులు త్వరగా పూర్తి చేయండి

- రాష్ట్ర రవాణా రోడ్లు, భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పి.ఎస్.ప్రద్యుమ్న



కర్నూలు, ఆగస్ట్ 16, మనం న్యూస్థ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిమిత్తం భూమి సేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా రాష్ట్రంలోని జాయింట్ కలెక్టర్ లను రాష్ట్ర రవాణా రోడ్లు వ భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పి.ఎస్.ప్రద్యుమ్న అదేశించారు. బుధ వారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి అని జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సంబంధిత అధికారులతో రాష్ట్రంలోని జాతీయ రహ దారులు నిమిత్తం భూమి సేకరణ పనుల గురించి జిల్లా స్పెషల్ ఆఫీసర్, రవాణా, రోడు , భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పి.ఎస్.ప్రద్యుమ్న వీడి యో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రవాణా, రోడ్లు, భవనా ల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిమిత్తం భూమి సేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని రాష్ట్రంలోని జాయింట్ కలెక్టర్‌లను అదేశించారు. రాష్ట్రంలో జరుగుతున్న రోడ్డు విస్త రణ పనులు నిమిత్తం భూమి సేకరణ పనుల లో ఉన్న సమస్యలు వారికి ఇవ్వవలసిన కంపెన్సేషన్ విషయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారుల ఆర్వో కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న విష యాలు, అవార్డు సమస్యల వివరాల గురించి తెలుసుకున్నారు. అటవీ శాఖ భూములు మరియు మైనారిటీ శాఖ భూముల నిమిత్తం రావలసిన పర్మిషన్లు గురించి తెలుసుకున్నారు. ఎంత మొత్తం జాతీయ రహదారుల వారి నుండి ఇప్పటివరకు ఎంత కంపెన్సేషన్ వచ్చింది ఇంకా ఎంత కంపెన్సేషన్ పెండింగ్‌లో ఉంది తదితర విషయాలు వివరంగా అన్ని జిల్లా ల జాయింట్ కలెక్టర్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. సోమయాజులపల్లి - డోన్ రహదారి భూసేకరణ పనులు ఏ విధంగా జరుగుతున్నాయని, అలాగే ఆత్మకూరు - సంగమేశ్వరం రోడ్డు విస్తరణ కొరకు భూసేకరణ చేస్తున్న విషయాల గురించి కర్నూలు జిల్లా అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు.నన్నూరు ఫుట్ ఓవర్ బ్రిడ్జి మరియు హుసేనాపురం దగ్గర అండర్ పాసెజ్ బ్రిడ్జి గురించి చర్చించి త్వరగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రిన్సి పల్ సెక్రటరీ ని కోరారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌ ర్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నేషనల్ హైవే అధికారులు, సంబంధిత అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబికారాణికి డాక్టరేట్



మహానంది, ఆగస్టు 16, మనం న్యూస్: కర్నూల్ డిగ్రీ కళాశాల కామ ర్స్ అధ్యాపకురాలు పర్వత అంబికా రా ణికు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఉమెన్ ఎంట్రీ ప్రెన్యూ రేషన్ షిప్ ఇన్ రాయ లసీ రీజన్ ,ఆఫ్ ఆంధ్రప్రదేశ్. అనే అం శంపై పరిశోధన చేసినందుకుగాను రా యలసీమ యూనివర్సిటీ ( డాక్టరేట్ అ వార్డును) ప్రధానం చేశారు. రాయలసీ మ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్. సు రేష్ కుమార్ (గైడ్) ఆధ్వర్యంలో పరిశో దన నిర్వహించారు. కర్నూలు డిగ్రీ కళా శాల కరస్పాండెంట్. డాక్టర్ ఉమామహేశ్వరరావు. కళాశాల అధ్యాప కుల బందం రవీంద్ర, గౌస్. జయరాముడు, అనసూయ ,అపర్ణలక్ష్మి, సునీత రోజ్,సంధ్య. తదితరులు అభినందించారు.

## కేసీకి నీరు ఇవ్వలేని ఎంపీ ఎమ్మెల్యే ఎందుకు..?

- చేతకాకపోతే క్రాఫ్ హాలిడే ప్రకటించండి.
- నిర్లక్ష్యం చేస్తే ముచ్చుమర్రి లిఫ్టు ముట్టడిస్తాం.. వామపక్ష రైతు సంఘాల హెచ్చరిక !



నందికొట్కూరు టౌన్, ఆగస్టు 16, (మనం న్యూస్) నంది కొట్కూరు పట్టణంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. సంద ర్భంగా వారు మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలో 80 శాతం మంది రైతాంగం కేసి కెనాల్ ఆయకట్టు రైతులు ఉన్నారని జూన్ మాసంలో విడుదల చేయాల్సిన నీరు ఆగస్టు మాసంలో పూర్తి అవుతున్న విడుదల చేయకపోవడం వల్ల అధికారుల మాటలు విని అరతడి పంటల వేసిన రైతులు పంట ఎండిపోయి పూర్తిగా నష్టపో యారని వర్రీ రైతుల పరిస్థితి అగమ్య గొచరంగా తయారైందని, నం దికొట్కూరు నియోజకవర్గ రైతాంగాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్న ఎమ్మెల్యేలు ఎంపీలు తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలి

## రెండవ దశ రీసర్వే పనులు పూర్తి చేయండి

- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్



నంద్యాల ప్రతినిధి, ఆగస్టు 16. మనం న్యూస్: జిల్లాలో చేపట్టిన రెండవ దశ రీసర్వే పనుల ప్రక్రియను ఈ నెలాఖరులోపు పూర్తి చే యాలని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, మండల తహసీ ల్దార్లను జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రీసర్వే, అసైన్మెంట్ భూములు, భూసేకరణ, ఓటర్ల జాబితా సవరణ తదితర అంశాలపై ఆర్డీఓలు, అన్ని మండలాల తాసిల్దార్లు, ల్యాండ్ అండ్ సర్వే అధికారులతో వీడియో కన్ఫెరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ దశ రీ సర్వే పనుల పక్రియకు సంబంధించి 76 గ్రామాలకు గాను 23 గ్రామాలలో పూర్త యిందని, మిగిలిన 53 గ్రామాలలో ఆగస్టు 31వ తేదీ లోపు రీసర్వే ప్రక్రియ పూర్తి చేయాలని అన్ని మండలాల తాసిల్దార్లు, ల్యాండ్ అం డ్ సర్వే అధికారులను ఆదేశించారు.జాతీయ రహదారి 340సికి సం బంధించి నందికొట్కూరు, జూపాడుబంగ్లా, పాములపాడు, ఆత్మకూ రు మండలాల్లో పెండింగ్ ఉన్న 640 క్లైయిమ్ లను ఆర్డీవోలు, సం బంధిత మండల తాసీల్దార్లు నాలుగు రోజుల్లో పూర్తి చేసి పంపాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే 167 కేకు సంబంధించి కల్వకుర్తి నుండి నంద్యాల వరకు వెలుగోడు, ఆత్మకూరు, బండి ఆత్మకూరు, కొత్త పల్లి, నంద్యాలలలో పెండింగ్ లో ఉన్న కేటగిరిజైషన్ ఆఫ్ ల్యాండ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంటింటి ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి ఫార్మ్-6 కింద 7,2 61, ఫార్మ్-7 కింద 5,143, ఫార్మ్-8 కింద 20,574 క్లెయిమ్స్ పెం డింగ్లో ఉన్నాయని ఇప్పటివరకు 63 శాతమే పూర్తయిందని మిగి లిన 37 శాతాన్ని ఈనెల 21వ తేదీలోగా వెరిఫికేషన్ పూర్తి చేసి ఓటర్ల జాబితాలో సవరించాలని ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లను కలెక్టర్ ఆదేశిం చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ పుల్లయ్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి హరికష్ణ, కలెక్టరేట్ లోని సెక్షన్ల సూపరింటెండెం ట్లు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ బీమా పేదలకు వరం

- మతి చెందిన కుటుంబానికి తక్షణ సహాయం అందించిన సర్పంచ్ పాల్ దినకర్

కౌతాళం, ఆగస్టు 16 (మనం న్యూస్): మండలం కౌతాళం గ్రామం సచివాలయం-1 పరిధిలో నివాసం ఉంటున్న లడ్డు ఆదాము ఈ నెల 14వ తేదీన మరణించారు. వైస్సార్ భీమా పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న 10,000/-రూపాయలును తక్షణ సహాయం తేదీ 15వ తేదీన లడ్డు ఆదాము భార్య లడ్డు రేష్మ (నామిని) కి వెల్ఫేర్ అసిస్టెంట్, వాలంటీర్ ఆధ్వర్యంలో సర్పంచ్ యస్.పాల్ దినకర్ చేతుల మీదుగా అందించడమైనది.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

- పిజెపి క్రీడా మైదానంలో అంతర్ జిల్లా ఫుట్ బాల్ టోర్నమెంట్
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 16, (మనం న్యూస్) : క్రీడలతోనే మానసిక ఉల్లాసం, శారీరక ధృడత్వం ఏర్పడుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. పెబ్బేరు మండలంలోని పిజెపి క్రీడా మైదానంలో అంతర్ జిల్లా స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్‌ను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి మంత్రి నిరంజన్ రెడ్డి బుధవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ప్రసంగిస్తూ.. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని, ప్రతి క్రీడాకారునిలో ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, సాటి క్రీడాకారునిలో ఉన్న ప్రతిబను గుర్తించి వారితో పోటీపడి ప్రతిభను నేర్చుకోవాలని తప్పా తక్కువ చేసి చూడవద్దని, దీనినే క్రీడా స్ఫూర్తి అంటారని సూచించారు. వనపర్తి జిల్లా చాలా ప్రత్యేక కలిగి ఉందని, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులను అందించిన జిల్లా వనపర్తి అని గుర్తు చేశారు. ఆగష్టు 16 నుండి 18 వరకు పెబ్బేరులోని పిజెపి క్రీడా మైదానంలో అంతర్ జిల్లా స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇక్కడి ప్రత్యేకతలను తెలుసుకోవాలని, జూరాల, రంగాపూర్, బీచ్‌పల్లి వంటి ప్రాంతాలను సందర్శించాలని తెలిపారు. ఈ ప్రాంతం చిరకాలంగా మీ మదిలో గుర్తుండిపోవాలని చెప్పారు. ఆటల ద్వారా తమ నైపుణ్యాన్ని మెరుగు పర్చుకోవాలని, గెలుపు ఓటములు సహజమని, గెలిచిన వారు ఓడిన వాళ్ల పోరాడిన తీరును మెచ్చుకోవాలని సూచించారు. మారడోన, మెస్సీ, రోనాల్డో వంటి అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు.







### క్రీడలతో నైపుణ్యం, సామర్థ్యం పెరుగుతుంది

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

క్రమ శిక్షణతో ఆటలు ఆడితో నైపుణ్యం, సామర్థ్యం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. జిల్లాలో క్రీడా సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తున్నందుకు ఫుట్ బాల్ అసోసియేషన్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఏ ప్రాంతంలో వెళ్లి టోర్నమెంట్‌లో పాల్గొన్నా.. కొన్ని జ్ఞాపకాలు ఉండిపోతాయని, వనపర్తి జిల్లా నుండి అందరూ తీపి జ్ఞాపకాలతో వెళ్లాలని ఆకాంక్షించారు. ఇక్కడి వంటకాలు చాలా బాగుంటాయని, చూడాల్సిన ప్రాంతాలు సైతం ఉన్నాయని చెప్పారు. క్రీడాకారులు ఆటలు ఆడేటప్పుడు వారి ముఖంలో ఒక చైతన్యం, ఉత్తేజం ఉంటుందని అది జీవితంలో ఒక చుక్కాని వలే పని చేస్తుందని తెలిపారు. భారత దేశంలో సైతం పేరు గాంచిన గొప్ప ఫుట్ బాల్ క్రీడాకారులు ఉన్నారని, అందులో సునీత చత్రి ఒకరని గుర్తు చేశారు. అతన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కరుణశ్రీ, మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, వైస్ ఛైర్మన్ కర్రే స్వామి, జిల్లా క్రీడా శాఖల అధికారి సుధీర్ రెడ్డి, తహసీల్దార్ లక్ష్మీ, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాలు ప్రపంచ భాండాగారాలు



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 16, (మనం న్యూస్) : చరిత్ర, ప్రపంచ విజ్ఞానం పుస్తక భాండాగారమే అని ఐక్య వేదికల అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని రాజీవ్ చౌక్‌లో ఏర్పాటు చేసిన 'నవతెలంగాణ' బుక్ హౌస్‌ను ఆయన బుధవారం సందర్శించారు. పట్టణంలో బుక్ హౌస్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమన్నారు. ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు నాగరాజు, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాషా, వి6 ఉమ్మడి జిల్లా స్టాఫర్ శ్రీనివాస్ సాగర్‌లకు విప్లవ నేత చేగువేరా పోరాట సంచికలను బహుమతిగా అందజేసినట్లు సతీష్ యాదవ్ తెలిపారు. ఈ రోజుల్లో వాట్సాప్, ఫేస్‌బుక్కల్లో ఉండే సమాచారం ప్రజలకు ఉపయోగపడదని అన్నారు. చరిత్ర కారులు, విప్లవ రచయితలు, కళాకారులు రచించిన ఈ పుస్తకాలు విద్యార్థులకు, విద్యావంతులకు ఎంతో విజ్ఞానం అందిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రాజీవ్ చౌక్‌లో ఉన్న 'నవతెలంగాణ'స్టాల్‌ను సందర్శించి చరిత్ర, విజ్ఞానాన్ని పొందాలని ఆయన సూచించారు.

## ఆలయాల్లో భక్తుల సందడి



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 16, (మనం న్యూస్) : పట్టణంలోని ఆలయాల్లో బుధవారం భక్తులతో సందడి నెలకొంది. అమావాస్యను పురస్కరించుకొని వనపర్తి మండలం అచ్చుతాపురం, ఈర్లగుట్టలోని వదల పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయం, రాజనగరం వడ్డగిరి సమీపంలోని గోశాల, గోపాల్‌పేటలోని శివాలయం, వ్యవసాయ మార్కెట్ యార్డులోని లక్ష్మి గణపతి ఆలయంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మి గణపతి ఆలయంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం నుండి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భజన కార్యక్రమం నిర్వహించారు. పూజల అనంతరం లక్ష్మీ గణపతి ఆలయంలో భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ప్రతి అమావాస్యకు ఒకరు అన్న దాన వితరణ ధాతలుగా వ్యవహరిస్తున్నారు. దాచా లక్ష్మమ్మ, లక్ష్మయ్య దంపతులు, వేముల చంద్రకళ వెంకటేశ్వర్లు అన్న ప్రసాద ధాతలని అగ్రికల్చర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మారం బాలకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ప్రేమనాథ రెడ్డి, గంజిలోని వ్యాపార ప్రముఖులు పాల్గొన్నారు.

## 'ధర్పణ్'తో తప్పిపోయిన వారి సమాచారం

- జిల్లా ఐటి ఎస్.ఐ అభిషేక్ రెడ్డి



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 16, (మనం న్యూస్) : 'ధర్పణ్' ఫేస్ రికగ్నిషన్ పోర్టల్ సహాయంతో తప్పిపోయిన వ్యక్తులను గుర్తించి వారి బంధువులతో కలపడం జరుగుతుందని జిల్లా ఐటి ఎస్.ఐ అభిషేక్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ రక్షిత కృష్ణమూర్తి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్నీ పోలీస్ స్టేషన్లో రైటర్లకు సమావేశ హాల్ నందు 'ధర్పణ్' యాప్‌పై బుధవారం ప్రొజెక్టర్ ద్వారా ట్రైనింగ్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ యాప్‌తో తప్పిపోయిన వ్యక్తులను వారి బంధువుల వద్దకు చేర్చుడానికి సహాయ పడుతుందన్నారు. తెలంగాణ పోలీసులు అభివృద్ధి చేసిన ధర్పణ్ పోర్టల్ ద్వారా దేశంలో ఎక్కడ తప్పిపోయిన వ్యక్తలనైనా గుర్తించడంలో పోలీసులకు సహాయ పడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీసులు ధర్పణ్ అనే ఫెసిషియల్ రికగ్నైజేషన్ టోల్‌ను అభివృద్ధి చేశారన్నారు. మిస్సయిన వ్యక్తుల ఫొటోలను, గుర్తి తెలియని శవాలను సిసిటిఎన్ఎస్ నుండి డాటాను పొంది సేకరించిన డాటా నుండి ఫొటోను సరి పోలికను కనుగొన్న వెంటనే పోలీసులకు సమాచారం పంపితే బంధువులు వెంటనే కలుస్తారన్నారు. కార్యక్రమంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎస్.ఐ అభిషేక్ రెడ్డితోపాటు ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి నమోదు చేసుకోవాలి

నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 16, (మనం న్యూస్) : జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఈ నెల 25లోగా పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా విధ్యాధికారి గోవిందరాజులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 5వ. తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు 15 సంవత్సరాల సర్వీసు, ఉపాధ్యాయులకు 10 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి ఉండాలన్నారు. మరిన్ని వివరాల కోసం జిల్లా సైన్స్ అధికారి కృష్ణా రెడ్డి ఫోన్ నెం : 9989921105ను సంప్రదించాలని ఆయన కోరారు. 25 తర్వాత వచ్చిన ప్రతిపాదనలు స్వీకరించబడవని తెలిపారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు కృషి చేయాలి

- కస్తూర్బా గాంధీ పాఠశాల ఆకస్మిక తనిఖీ
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 16, (మనం న్యూస్) : సీజనల్ వ్యాధులను నివారించేందుకు వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ శాఖల సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. పెబ్బేరు మున్సిపాల్టీలోని ప్రభుత్వ ఆస్పత్రిని, మున్సిపల్, తహసీల్దార్ కార్యాలయం, కస్తూర్బా గాంధీ పాఠశాలను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన కలెక్టర్ సీజనల్ వ్యాధులను నివారించేందుకు అవసరమైన మందులు ఉన్నాయా లేవా అని స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ఆస్పత్రికి వచ్చిన వారు ఎలాంటి రోగాలతో ఎక్కువ మంది వస్తున్నారో వివరాలు సేకరించారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. చేపట్టిన అభివృద్ధి పనులు, పారిశుధ్య కార్యక్రమాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దోమలు విపరీతంగా పెరిగాయని వాటిని నివారించడానికి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మురుగు నీరు ఎక్కడా ఆగకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చేపటిటన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి, రిజిస్ట్రేషన్ పనులను సమీక్షించారు. కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్ పరిసరాల పరిశుభ్రత, వంటకాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి హిందీ అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.

# ఓటరు జాబితాపై ప్రచారం నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్లు, స్వీప్ నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- జాయింట్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ సర్ఫరాజ్ అహ్మద్





వనపర్తి/నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 16, (మనం న్యూస్) : ఓటు హక్కు అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసేలా గ్రామ, వార్డు స్థాయిలో ప్రచారం నిర్వహించాలని జాయింట్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ సర్ఫరాజ్ అహ్మద్ సూచించారు. హైదరాబాద్ నుండి కలెక్టర్లు, స్వీప్ నోడల్ అధికారులతో ఆయన బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి మాట్లాడారు. 18–19ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా స్వీప్ యాక్టివిటీ ద్వారా మండల, గ్రామ స్థాయిలో ప్రచారం చేయించాలని సూచించారు. అలాగే దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్‌లు ప్రతి ఒక్కరూ ఓటు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఇంటింటికి వెళ్లి 18–19 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఏవరైనా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోలని వారు ఉన్నారా అని తెలుసుకునేలా చూడాలన్నారు. కళాశాల విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించేలా ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, నాగర్ కర్నూల్ కలెక్టర్ పి ఉదయ్ కుమార్‌లు మాట్లాడుతూ.. కొత్త ఓటరు నమోదు కోసం వచ్చిన దరఖాస్తులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి పరిష్కరించడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో స్వీప్ యాక్టివిటీ పెంచడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో వనపర్తి ఆర్డీఓ పద్మావతి, స్వీప్ నోడల్ అధికారి రమేష్ రెడ్డి, రామ మహేశ్వర్ రెడ్డి, నాగర్ కర్నూల్ అదనపు కలెక్టర్ కె సీతారామా రావు, డిఇఓ గోవింద రాజులు, స్వీప్ నోడల్ ఆఫీసర్ రాంమోహన్, సెక్షన్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి కాంగ్రెస్‌లో భగ్గుమన్న వర్గ పోరు

- చిన్నారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వివాదం

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 16, (మనం న్యూస్) : వనపర్తి కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు భగ్గుమంటున్నది. మొదటి నుండి చిన్నారెడ్డిపై అసమ్మతి సెగలు వినిపిస్తూనే ఉన్నాయి. ఇందుకు నిదర్శనం చిన్నన్నకు, యువజన కాంగ్రెస్ నాయకుల మధ్య నువ్వా నేనా అన్నట్లుగా వాగ్వివాదం చేటు చేసుకుంటున్న సంఘటనలు పునరావృతం అవుతూనే ఉన్నాయి. చోటా, బడా నాయకుల మధ్యసఖ్యత లేకపోవడమే ఇందుకు కారణమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి సమక్షంలో వనపర్తి శాసన సభ నియోజకవర్గ సమీక్షా స మావేశాన్ని బుధవారం నిర్వహించారు. కాంగ్రెస్ క్రమ శిక్షణ కమిటీ అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ చిన్నారెడ్డి నియోజకవర్గంలో ఒం టెద్దు పోకడపోతున్నారని నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన కమిటీలను తన ఇష్టానుసారంగా ఏర్పాటు చేసుకున్నారని నియోజకవర్గ స్థాయి కార్యకర్తలు, నాయకులు వాగ్వివాదానికి దిగారు. రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులుగా ఉన్న తన మండలంలో సైతం యువజన సంఘం ఆధ్వరయలో ఏర్పాటు చేసిన కమిటీలో తనకి ఎలాంటి సమాచారం లేదని శివసేనా రెడ్డి ప్రశ్నించడంతో మొదలైన వాగ్వివాదం తీవ్ర స్థాయికి చేరింది. నాయకులు వారి సలహాలు, సూచనలు తెలియజేయాలంటూ నిర్వహిస్తు న్న సమయంలో చిన్నారెడ్డి నియోజకవర్గంలో ఒంటరిగా వెళ్తున్నారని, ఎ వ్వరినీ కలుపుకోవడం లేదని పలువురు నాయకులు చేసిన ఆరోపణలను ఖండిస్తూ చిన్నారెడ్డి వర్గీయులు జై చిన్నన్నా అంటూ తోపులాట జరిగింది. తామంటే తామంటూ బాహుబలికి దిగిన వారిని మాజీ ఎంపి మల్లు రవి సముదాయించి పంపిచి వేశారు. సమావేశం వాయిదా పడింది. వాగ్వివా దం కొనసాగుతున్న సమయంలో చిన్నారెడ్డి పల్లెత్తి మాట మాట్లాడకపోవ డంచర్చనీయాంశంగా మారింది.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 16 (మనం న్యూస్) : ప్రజా సంక్షేమమే సిఎం కేసిఆర్ ప్రభుత్వ లక్ష్యమని బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమంపై ఆయన 'మనం'తో బుధవారం మాట్లాడుతూ. పలు అంశాలను వివరించారు. 60ఏళ్లల్లో చేయలేని ప్రగతిని సిఎం కేసిఆర్ నాయకత్వంలో 9ఏళ్లల్లో సాధ్యమైందన్నారు. వారికి మన సహకారం ఉంటే మరింత ముందుకు వెళ్తారని తెలిపారు. దేశంలో ఏ ప్రభు త్వం చేయని విధంగా 20 రోజుల్లోనే సంక్షేమంపై 10 అంశాలపై సిఎం కేసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. గృహలక్ష్మీ లబ్ధిదారులు 4 లక్షల మందికి రూ. 12 వేల కోట్లు, ఆర్టీసీ విలీనం లబ్ధిదారులు 43,373, రేషన్ డీర్ల కమీషన్ లబ్ధిదారులు 17, 227 మందికి రూ. 139కోట్లు, రైతు రుణమాఫీ లబ్ధిదారులు 5.11లక్షల మందికి రూ. 600 కోట్లు, గురుకులాల్లో డైట్ ఛార్జీలు లబ్ధిదారులు 7.50కోట్ల మందికి రూ. 2,847కోట్లు విడుదల అయ్యాయని తెలిపారు. అలాగే విఆర్ఏల క్రమబద్ధీకరణ లబ్ధిదారులు 20, 555మం ది, పోడు పట్టాల లబ్ధిదారులు 1,51,635 మందికి 4,06,389 ఎకరాల పంపిణీ చేసినట్లు తెలిపారు. మెట్రో విస్తరణ పొడవు 310 కిలోమీటర్లకు రూ. 69.100కోట్లు, పాలమూరు ఎత్తిపోతల నుండి 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు, సబ్బండ వర్గాల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్న సిఎం కేసిఆర్‌కి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ప్లాట్ల రిజిస్ట్రేషన్‌కు ప్రభుత్వం అవకాశం

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 16, (మనం న్యూస్) : మున్సిపాల్టీ పరిధిలో రిజిస్ట్రేషన్ గాకుండా నోటరీ కలిగిన ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసి రెగ్యులరైజ్ చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిఓ ఎంఎస్ నెం. 84 ప్రకారం ఎవరైతే ప్లాటు కొనుగోలు చేసి వివిధ కారణాల వల్ల రిజిస్ట్రేషన్ గాకుండా నోటరీ కలిగిన వారికి ఈ జిఓ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసి రెగ్యులరైజ్ చేయాలన్నారు. నోటరీ కలిగి ఉండి 125 గజాల లోపు స్థలం ఉన్న వారి నుండి దరఖాస్తులు తీసుకొని ఎలాంటి స్టాంపు చార్జీలు లేకుండా రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. 125 గజాల స్థలం కంటే ఎక్కువ ఉంటే ప్రసుతం ఉన్న స్టాంప్ రేటు ప్రకారం స్టాంప్ చార్జీలు వసూలు చేసి అదనంగా రూ. 5లు జరిమానాతో రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా మీ సేవా ద్వారా తగిన ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# నార్తంప్టన్‌షైర్ జట్టుకు ఎదురుదెబ్బ..

## మిగతా మ్యాచ్‌లకు పృథ్వీ షా దూరం..!

వన్డే కప్‌లో నార్తంప్టన్షైర్ జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. దంచి కొడుతున్న ఓపెనర్, భారత స్టార్ క్రికెటర్ పృథ్వీ షా గాయ పడ్డాయడు. దాంతో ఈ స్టార్ బ్యాటర్ మిగతా మ్యాచ్లకు దూరం కానున్నాడు. దుర్హాం జట్టుతో జరిగిన మ్యాచ్లో ఫీల్డింగ్ చేస్తుండగా షా మోకాలికి గాయం అయింది. మొదట్లో చిన్న గాయమే అనుకున్నారంతా. కానీ, స్కానింగ్లు తీశాక అనుకున్నదానికంటే గాయం తీవ్రత ఎక్కువ ఉందని తెలిసింది.

దాంతో, భారత క్రికెట్ బోర్డు వైద్య బృందానికి పృథ్వీ షా ఈ విషయం తెలియ చేశాడు. లండన్లో ఉన్న స్పెషలిస్ట్లు అతడికి ట్రీట్మెంట్ చేసే అవకాశం ఉంది. 'ఇది మాకు నిజంగా పెద్ద షాక్. అద్భుత ఆటతో పృథ్వీ మా క్ల ప్రభావం చూపాడు. ఒకవేళ అతడు మిగతా మ్యాచ్లకు దూరమైతే అది మాకు పెద్ద ఎదురుదెబ్బ' అని నార్తంప్టన్షైర్ హెడ్కోచ్ జాన్ సాడ్లర్ ఓ ప్రకటనలో తెలిపాడు.

ఐపీఎల్ 16వ సీజన్లో పేలవ ఫామ్తో షా విమర్శలపాలయ్యాడు. ఈ విధ్వంసక ఓపెనర్ భారీ స్కోర్లు చేయకపోవడం ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ప్లే ఆఫ్స్ అవకాశాల్ని దెబ్బతీసింది. దాంతో, వెస్టిండీస్ పర్యటనకు సెలెక్టర్లు అతడిని పక్కన పెట్టారు. మళ్లీ భారత జట్టులోకి రావాలంటే మళ్లీ పరుగులు సాధించడం ఒక్కటే మార్గమని షా అనుకున్నాడు. ఇంగ్లండ్లో జరుగుతున్న వన్డే కప్తో మళ్లీ టచ్లోకి వచ్చాడు. సోమర్సెట్పై డబుల్ సెంచరీ (244), దుర్హాం జట్టుపై సెంచరీ(125 నాటౌట్)తో చెలరేగాడు.



# వరల్డ్ కప్ జట్టులో వికెట్ కీపర్ ఎవరు..?

## ఈ ఇద్దరి మధ్యే గట్టి పోటీ..!



సొంతగడ్డపై జరుగనున్న వరల్డ్ కప్‌లో భారత జట్టు ఫేవరెట్గా బరిలోకి దిగనుంది. టోర్నీకి రెండు నెలల కంటే తక్కువ సమయం ఉండడంతో జట్టు కూర్పుపై మేనేజ్మెంట్ మల్లగుల్లాలు పడుతోంది. ఆసియా కప్‌తో వరల్ కప్ జట్టుపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రెగ్యులర్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఇంకా ఫిట్నెస్ సాధించ లేదు. దాంతో, అతడి స్థానం కోసం యువ ఓపెనర్ ఇషాన్ కిషన్, సంజూ శాంసన్ మధ్య పోటీ నెలకొంది. అంతే కాదు ప్రస్తుతం ఎన్సీఏలో కోలుకుంటున్న కేఎల్ రాహుల్ ఫిట్నెస్ సాధిస్తే వీళ్లలో ఒకరు మాత్రమే సెలెక్ట్ అయ్యే అవకాశం ఉంది. అయితే.. విండీస్ సిరీస్లో అదరగొట్టిన ఇషాన్ను తీసుకుంటారా? అనుభవజ్ఞుడైన సంజూకి చోటిస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది.

### రికార్డులు చూస్తే..

ఇషాన్ కిషన్, శాంసన్ ఇద్దరూ ఒంటిచేత్తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేయగల ఆటగాళ్లు. ధనాధన్ బ్యాటింగ్‌తో పాటు అవలీలగా బంతిని స్టాండ్స్లోకి పంపడంలో సిద్ధహస్తులు. ఇద్దరి వన్డే రికార్డులు తిరగేస్తే.. ఇప్పటి వరకు ఇషాన్ కిషన్ 16వ వన్డేలు ఆడాడు. ఈ లెఫ్ట్ హ్యాండర్ 46.26 సగటుతో 694 పరుగులు చేశాడు. అంతేకాదు ఏడాది కింద డిసెంబర్లో బంగ్లాదేశ్పై డబుల్ సెంచరీ(213) కొట్టాడు. మరో వైపు 13 వన్డేలు ఆడిన శాంసన్ 55.71 సగటుతో 390 రన్స్ బాదాడంతే.నిరుడు కారు యాక్సిడెంట్లో గాయపడడంతో భారత జట్టుకు వికెట్ కీపర్ సమస్య ఎదురైంది. టెస్టుల్లో అతడి స్థానంలో వచ్చిన శ్రీకర్ భరత్ పర్వాలేదనిపించాడు. అయితే.. పంత్లా ధాటిగా ఆడలేకపోయాడు. దాంతో, వరల్ కప్లో పరుగులు సాధించగల వికెట్ కీపర్ కోసం సెలెక్టర్లు చూస్తున్నారు. గతంలో 5వ స్థానంలో రాణించిన రాహుల్కు వికెట్ కీపర్గా అనుభవం ఉంది. దాంతో, అతడు జట్టులో ఉండడం ఖాయం అనిపిస్తోంది.అయితే. ఈ మధ్యే ముగిసిన విండీస్ సిరీస్‌లో ఇషాన్ కిషన్ దంచి కొట్టాడు. రెండు టెస్టులో హాఫ్ సెంచరీ బాదిన అతను వన్డేల్లోనూ హ్యాట్రిక్ ఫిఫ్టీలతో ఆకట్టుకున్నాడు. మరోవైపు రెండేళ్ల తర్వాత వన్డే జట్టులోకి వచ్చిన శాంసన్ రెండో వన్డేలో 9 పరుగులతో విఫలమయ్యాడు. కీలకమైన ఆఖరి వన్డేలో అర్ధ శతకంతో మెరిశాడు. ఆ తర్వాత ఐదు టీ20 సిరీస్లో సంజూ తీవ్రంగా నిరాశ పరిచాడు. దాంతో, ప్రపంచ కప్ జట్టుకి ఎంపికయ్యే అవకాశాన్ని చేజార్చుకున్నాడంటూ మాజీలు అతడిని విమర్శిస్తున్నారు.

# మైదానంలోకి దిగిన రిషబ్..

## సిక్సర్లు, ఫోర్లతో చెలరేగిన పంత్..!

క్రికెట్ అభిమానులకు శుభవార్త. స్టార్ బ్యాటర్, వికెట్ కీపర్ రిషబ్ పంత్ బ్యాట్ పట్టి మైదానంలోకి దిగాడు. గతేడాది చివరలో జరిగిన కారు ప్రమాదంలో పంత్ తీవ్రంగా గాయపడ్డ విషయం తెలిసిందే. ఇటీవల బ్యాటింగ్ ప్రాక్టీస్ ప్రారంభించగా.. ప్రస్తుతం పంత్ బ్యాటింగ్ చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది. పంత్ మైదానంలో చాలాసేపు క్రీజులో నిలబడి సాధన చేశాడు. పంత్ బ్యాటింగ్కు దిగడాన్ని చూసిన ఫ్యాన్స్ సందడి చేశారు.బ్యాటింగ్ అనంతరం వికెట్ కీపింగ్ ప్రాక్టీస్లో పాల్గొన్నాడు. లోకల్ మ్యాచ్లో చాలాసేపు క్రీజులో నిలబడి ఫోర్లు, సిక్సర్లు బాది అభిమానులను అలరించాడు. రోడ్డు ప్రమాదం తర్వాత కాలికి శస్త్ర చికిత్స చేసుకున్న రిషబ్ పంత్.. మూడు నెలలు మంచానికే పరిమితమయ్యాడు. ఇటీవల కోలుకున్న రిషబ్ పంత్.. బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ రిహాబిలిటేషన్లో ఉన్నాడు. ఇక వచ్చే ఏడాది ఇంగ్లండ్తో జరిగే టెస్టు సిరీస్కు పూర్తిగా కోలుకొని జాతీయ జట్టులోకి వస్తాడని బీసీసీఐ భావిస్తున్నది.

# అగ్రస్థానం నిలబెట్టుకున్న సూర్య..

## రెండో ర్యాంక్‌లో హార్దిక్ పాండ్యా

భారత స్టార్ క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్ టీ20ల్లో అగ్రస్థానం నిలబెట్టుకున్నాడు. అఫ్గనిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ బౌలింగ్ ర్యాంకింగ్స్లో నంబర్ 1గా నిలిచాడు. టీ20 ఆల్రౌండర్లలో బంగ్లాదేశ్ కెప్టెన్ షకిబుల్ హసన్ టాప్ ర్యాంక్ సొంతం చేసుకున్నాడు. టీమిండియా పొట్టి ఫార్మాట్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఆల్రౌండర్ల జాబితాలో రెండో ర్యాంక్ సాధించాడు. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ ప్రకటించింది. వెస్టిండీస్‌పై ఐదు టీ20ల సిరీస్లో దంచి కొట్టిన సూర్య 907 పాయింట్లతో టాప్లో ఉన్నాడు. పాక్ ఓపెనర్ మహమ్మద్ రిజ్వాన్ రెండో స్థానం దక్కించుకున్నాడు. బాబర్ ఆజాం మూడు, ఎయిడెన్ మరక్రం నాలుగు, రీలే రస్సో ఐదో స్థానంలో కొనసాగుతున్నారు.

భారత క్రికెటర్లలో విరాట్ కోహ్లీ 17వ స్థానం, రోహిత్ శర్మ 34వ ప్లేస్లో ఉన్నారు. విండీస్ సిరీస్లో అద్భుతంగా రాణించిన తిలక్ వర్మ 46వ స్థానంలో నిలిచాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్లో ఒక్క భారత క్రికెటర్ కూడా టాప్ 10లో చోటు దక్కించుకోలేకపోయాడు.

**టాప్ -5 బౌలర్లు** : రషీద్ ఖాన్, జోష్ హేజిల్‌వుడ్(ఆస్ట్రేలియా), వనిందు హసరంగ(శ్రీలంక), మహీశ్ థీక్షణ(శ్రీలంక), ఆదిల్ రషీద్(ఇంగ్లండ్)లు టాప్ 5 ర్యాంకు దక్కించుకున్నారు.

టాప్ - 5 ఆల్రౌండర్లు : షకిబుల్ హసన్ (బంగ్లాదేశ్), హార్దిక్ పాండ్యా(భారత్), మహమ్మద్ నబీ(అఫ్గనిస్థాన్), షాదాబ్ ఖాన్ (పాకిస్థాన్), వనిందు హసరంగ(శ్రీలంక).



# భైరాగా సైఫ్ అలీఖాన్..

నందమూరి అభిమానులు ప్రస్తుతం జపిస్తున్న మంత్రం దేవర. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై జనాల్లో మాములు అంచనాలు లేవు. ఆ మధ్య విడుదలైన ఫస్టుక్ పోస్టర్ నుంచి ఇటీవలే రిలీజైన స్పెషల్ గ్లింప్స్ వరకూ ప్రతీది అంత కంతకూ అంచనాలు పెంచుతూనే వస్తున్నాయి. వచ్చే ఏడాది ఏప్రిల్ను టార్గెట్ పెట్టకున్న దేవర.. అదే స్పీడ్తో శరవేగంగా షూటింగ్ ఫినిష్ చేసుకుంటూ వెళ్తుంది. సొరచేపతో ఫైట్, డ్యూయల్ రోల్, అత్త పాత్రలో రమ్యకృష్ణ ఇలా రోజుకొక వార్త నెట్టింట వైరల్ అవుతూనే ఉన్నాయి. వాటిలో నిజమెంతుందో తెలియదు కానీ.. అవి మాత్రం తారక్ అభిమానుల్లో ఎక్కడలేని హైప్ తీసుకొస్తున్నాయి.ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి సైఫ్ అలీఖాన్ లుక్కు చిత్రయూనిట్ రిలీజ్ చేసింది. సైఫ్ బర్త్ డే సందర్భంగా రిలీజైన పోస్టర్ వీర లెవల్లో ఉంది. ఈ సినిమాలో సైఫ్ భైరాగా కనిపించనున్నాడు. యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను ప్రధానంగా సముద్రం బ్యాక్డ్రాప్లో రూపొందనుందట. ఈ సినిమాలో తారక్కు జోడీగా జాన్వీకపూర్ నటిస్తుంది. ఇక ఆచార్యతో కోలుకోలేని దెబ్బతిన్న కొరటాల శివ దేవరతో ఎలాగైనా గ్రాండ్ కంబ్యాక్ ఇవ్వాలని కసితో ఉన్నాడు. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా కనిపించబోతున్న ఈ సినిమాను యువ సుధ ఆర్ట్స్, ఎన్టీఆర్ ఆరట్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.




# మెగాస్టార్‌తో మురుగదాస్ మరోసారి?

మన టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు మెహర్ రమేష్ తెరకెక్కించిన చిత్రం భోళా శంకర్ కోసం అందరికీ తెలిసిందే. అయితే ఇది రీమేక్ కావడంతో అనుకోని రీతి స్పందనను అందుకోగా ఇక ఈ చిత్రం తర్వాత అయితే మెగాస్టార్ నుంచి స్ట్రైట్ చిత్రాలు వస్తున్నాయని ఆల్ మోస్ట్ కన్ఫామ్ అయ్యింది. ఇక ఈ లైనప్‌లో మరో క్రేజీ బజ్ ఇప్పుడు వినిపిస్తుంది. ఇప్పటికే మెగాస్టార్‌తో పవర్ ఫుల్ ఎమోషనల్ డ్రామా స్టాలిన్ చిత్రం చేసిన కోలీవుడ్ స్టార్ దర్శకుడు ఏ ఆర్ మురగదాస్‌తో మరోసారి వర్క్ చేసే ఛాన్స్ ఉన్నట్టుగా ఫ్రెష్ రూమర్స్ స్టార్ట్ అయ్యాయి. మరి ఇందులో ఇంకా ఎంతమేర నిజం ఉంది అనేది తెలియాల్సి. ప్రస్తుతం అయితే మురుగదాస్ కోలీవుడ్ దర్బార్ తర్వాత లాంగ్ గ్యాప్ అనంతరం కొత్త సినిమా అయితే చేయనున్నాడు. మరి ఈ క్రేజీ కాంబినేషన్ రిపీట్ అవుతుందో లేదో చూడాలి.

# మట్కాపై లేటెస్ట్ అప్‌డేట్

మన టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా ఇప్పుడు పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ లు చేస్తుండగా వీటిలో రీసెంట్ గా అయితే టాలెంటెడ్ దర్శకుడు పలాస ఫేమ్ కరుణ కుమార్ తో అనౌన్స్ చేసిన చిత్రం మట్కా కూడా ఒకటి. మరి ఈ చిత్రం పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా అనౌన్స్ చేయగా ఈ చిత్రంలో అయితే బాలీవుడ్ స్టార్ బ్యూటీ నోరా ఫతేహి కూడా నటిస్తున్నట్టుగా కన్ఫర్మ్ అయ్యింది.అయితే లేటెస్ట్ గా నోరా పై ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఇప్పుడు బయటకి వచ్చింది. దీని ప్రకారం నోరా ఫతేహి లేటెస్ట్ గా హైదరాబాద్ లో ల్యాండ్ అయ్యినట్టు తెలుస్తుంది. మరి ఇక్కడ ఈ చిత్రంలో తన లుక్ టెస్ట్ కోసం ఆమె వచ్చిందట. దీనితో ఈ న్యూస్ ఇప్పుడు బయటకి వచ్చింది. ఇక ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తుండగా జీవీ ప్రకాష్ సంగీతం అందిస్తుండగా వైరా క్రియేషన్స్ వారు అయితే నిర్మాణం వహిస్తున్నారు.



# మనీలాండరింగ్ కేసులో జాక్వెలిన్‌కు భారీ ఊరట

బాలీవుడ్ బ్యూటీ జాక్వెలిన్ ఫెర్నాండేజ్‌కు ఢిల్లీ కోర్టు లో భారీ ఊరట లభించింది. మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న జాక్వెలిన్ ఎలాంటి ముందస్తు అనుమతి అవసరం లేకుండానే తన పని నిమిత్తం విదేశాలకు వెళ్లేందుకు కోర్టు అనుమతించింది. ఈ మేరకు ఢిల్లీ పాటియాలా హౌస్ కోర్టు ఆమె బెయిల్ షరతులను సవరించాలని నిర్ణయించింది. రూ.200కోట్ల కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడైన సుకేశ్ చంద్రశేఖర్‌తో జాక్వెలిన్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నిందితురాలిగా పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ కేసులో ఆమెకు గతేడాది నవంబర్‌లో కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ముందస్తు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని కోర్టు పేర్కొంది. విదేశాలకు వెళ్లడానికి మూడు రోజుల ముందు ఈడీకి సమాచారం ఇవ్వాలని పేర్కొంది. తన పర్యటనకు సంబంధించిన సమగ్ర వివరాలను అందించాలని ఆదేశించింది. అందులో ఆమె వెళ్లే దేశం, బస చేసే ప్రదేశం, సంప్రదింపు నంబర్, ఎన్నిరోజు లు అక్కడ ఉంటారు..? వంటి ఇతర వివరాలను ముందుగానే కోర్టు కు సమర్పించాలని తీర్పునిచ్చింది. అయితే, తాను నటిని కావడంతో షూటింగ్ నిమిత్తం తరచూ విదేశాలకు వెళ్లాల్సి వస్తోందని జాక్వెలిన్ కోర్టుకు విన్నవించింది. కొన్నిసార్లు తక్కువ సమయంలోనే విదేశాలకు వెళ్లేందుకు ఒప్పుకోవాల్సి వస్తోందని, లేదంటే వృత్తిపరమైన అవకాశాలను కోల్పోతానని తెలియజేసింది. వీటిని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం.. గతంలో ఇచ్చిన మినహాయింపులను జాక్వెలిన్ దుర్వినియోగం చేయలేదని గుర్తించింది. ఈమేరకు ఆమె బెయిల్ షరతుల్లో మార్పులు చేయాలని నిర్ణయించింది.

మనం సినిమా manamcinema



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.